ఆంధ్ర సచిత్ర వారపత్రిక
ప్రతి సోమవారం కొత్త సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాలతో, తాజా సినీ వార్తలతో వెలువడుచున్నది. తప్పక చదవండి!

ఉదయం ** PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

విజయవాడ
శనివారం
17-11-1979
ANDHRAPATRIKA
Read R V No 49

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

సంపుటం : 66
సంచిక : 225
పుటలు : 6
వెల : 30 పైసలు



తంతితపాలా సిబ్బందికి బోనస్

రక్షణ, సివిల్ ఉద్యోగులకుకూడా ఇవ్వాలనిసంకల్పం

న్యూఢిల్లీ, నవంబరు 16 : ఉత్పాదనతో ముడిపెట్టి బోనస్ యిచ్చే పథకాన్ని తంతి, తపాలా ఉద్యోగులకు కూడా పర్తింపజెయాలని కేంద్రప్రభుత్వం నేడు నిశ్చయించింది. రక్షణ, సివిల్ ఉద్యోగులకు యిలాంటి పథకాలను ప్రవేశపెట్టాలని సంకల్పించినట్లు ప్రభుత్వం ప్రకటించింది.

రక్షణమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఒక ప్రకటన చేస్తూ, రక్షణ సివిల్ ఉద్యోగుల కృషిని మెరుగుపర్చగలిగేందుకూను ఉత్పాదనతో ముడిపెట్టి బోనస్ యిచ్చే పథకం రూపొందించవలసిన పరిస్థితులతో చర్చలు ప్రారంభించబడుతున్నవని తెలియజేశారు.

కమ్యూనికేషన్స్ మంత్రి శ్రీ జల్లికరుణ్, నేడిక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ బోనస్ విషయంలో తంతి తపాలా శాఖ ఉద్యోగుల ప్రతినిధులతో సంప్రదించి పథకం అమలు పర్చే పద్ధతులను రూపొందించడం జరుగుతుందని పేర్కొన్నారు.

రైల్వే సిబ్బందికి ప్రకటించిన బోనస్ పథకం వలెనే ఈ పథకం కూడా వున్నది. దీని వల్ల మొత్తం నేడు లక్షమంది ఉద్యోగులకు ప్రయోజనం కలుగుతుంది. అన్ని వర్గాల సిబ్బంది, శాఖకు సంబంధించిన తంతితపాలా ఉద్యోగులు, కాజువల్ కార్మికులు వీరిలో ఉన్నారు. శాఖాంతర్గత ఉద్యోగుల సంఖ్య సుమారు అయిదు లక్షలు ఉంటుంది.

జాతీయ తంతితపాలా ఉద్యోగుల సమాఖ్య, జాతీయ తంతి, తపాలా ఉద్యోగుల సంఘాల సమాఖ్య ప్రభుత్వ నిర్ణయం పట్ల హర్షం తెలిపారు. డిసెంబర్ ఎనిమిదవ తేదీన జరపతలపెట్టిన సమ్మె ఆలోచనను స్వస్తి చెప్పాలని రెండు సమాఖ్యలు నిర్ణయించాయి.

శ్రీ జల్లికరుణ్ నేడు తమను కలుసుకున్న తంతితపాలా ఉద్యోగుల ప్రతినిధులతో మాట్లాడుతూ, రైల్వేసిబ్బందికి సంబంధించి యిటీవల తీసుకున్న నిర్ణయంలోని లక్ష్యం ఉత్పాదకతను పెంచడం గనుక, తంతితపాలా ఉద్యోగులలో సంప్రతించి ఉద్యోగుల కృషిని మెరుగుపర్చగలిగేందుకు లుదేవిధమయిన పథకాన్ని రూపొందించనున్నట్లు ప్రభుత్వం ఆశిస్తున్నదని తెలియజేశారు.

ఈ లక్ష్యంతో తంతితపాలాఉద్యోగుల ప్రతినిధులతో చర్చలు ప్రారంభించబడుతున్నాయని ఆయన అన్నారు.

—o:o—

నేడే రాష్ట్ర కాంగ్రెస్ (ఐ) ఎన్నికల సంఘ సమావేశం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 16 : నవంబరు 17 వ తేదీ ఉదయం 10—30 గంటలకు జరిగే ఆంధ్రప్రదేశ్ ఇందిరా కాంగ్రెస్ ఎన్నికల సంఘ సమావేశానికి కేంద్ర సంఘ పర్యవేక్షకులుగా శ్రీ భీష్మ నారాయణసింగ్ శుక్రవారం సాయంత్రానికే హైదరాబాదు వస్తున్నారు.

ప్రదేశ్ ఇందిరా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఎం. ఎ. అజీజ్ అధ్యక్షత వహిస్తారు. ముఖ్యమంత్రి డాక్టరు మర్రి చెన్నారెడ్డి హాజరవుతారు. మిగతా సభ్యులు మంత్రులు శ్రీయుతులు జి. రాజారాం, ఎస్. జవాద్ రెడ్డి, జి. వెంకటస్వామి, ఎం. ఎం. హాషిం, వాడాల్ల ధర్మారావు, అమరనాథ రెడ్డి, పరకాల శేషావతారం, కోదేరు రంగారావు, పద్మనాభరాజు, పీరప్ప, ఎం. బాగారెడ్డి, యడ్లపాటి వెంకట్రావు, మాజీ మంత్రులు శ్రీయుతులు కోదాటి రాజమల్లు, టి. అంజయ్య, తెలంగాణా అభివృద్ధి మండలి మాజీ అధ్యక్షులు శ్రీ పి. జనార్దనరావు, శ్రీ మజ్జిగి తులసీదాస్, శ్రీ పి. రాజగోపాలనాయుడు హాజరవుతారు.

కొమ్మారెడ్డి ప్రభృతులకు జనతా టిక్కెట్లు

న్యూఢిల్లీ, నవంబరు 16 : లోక్‌సభ రద్దు కావడానికి ముందు జనతా పార్టీలో చేరిన శ్రీయుతులు కొమ్మారెడ్డి సూర్య నారాయణ, తులసీదాస్, భీష్మదేవ్, బాలకృష్ణయ్యలకు జనతాపార్టీ అభ్యర్థిత్వాలు లభించాయి.

లోక్‌సభకు జరగనున్న మధ్యంతర ఎన్నికలలో జనతాపార్టీ తరఫున పోటీచేసే పదిహేడుగురు అభ్యర్థుల పేర్లను పార్టీ కేంద్ర ఎన్నికల సంఘం నేడు ఖరారు చేసింది. ఇందులో ఆంధ్రప్రదేశ్ నుంచి నలుగురు, పశ్చిమబెంగాల్‌నుంచి ముగ్గురు, మధ్యప్రదేశ్‌నుంచి తొమ్మిదిమందిపేర్లున్నాయి.

శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ ఏలూరు నుంచి, శ్రీ తులసీదాస్ పెదపల్లి నుంచి, శ్రీ భీష్మదేవ్ నాగర్‌కర్నూలునుంచి, శ్రీ బాలకృష్ణయ్య తిరువతి నుంచి పోటీ చేస్తారు.

కాగా లాక్షద్వీప్‌లో కాంగ్రెస్‌తో పరిమితమయిన పొత్తుకు జనతాపార్టీ విముఖంగాలేకపోయినప్పటికీ జనతాపార్టీతో ప్రత్యక్షంగాగాని, పరోక్షంగాగాని ఎలాంటి పొత్తుకు వీలులేదని కాంగ్రెస్ కూటమి భాగస్వామి అయిన లోక్‌దళ్ స్పష్టం చేసింది. అందువల్ల లాక్షద్వీప్‌లోని నలభయి రెండు లోక్‌సభాస్థానాలకు జనతాపార్టీ పోటీ చేసే పరిస్థితి ఏర్పడింది.

కాగా ఇందిరాకాంగ్రెస్‌ను వోడించడం కోసం రాష్ట్రంలో త్రిముఖ పోటీలు నివారించాలని మాజీముఖ్యమంత్రి, ఎన్. సి. అధ్యక్షుడు శ్రీ వెంగళరావు పట్టుదలగా వున్నారు.



బొంబాయికి టైఫూన్ తుపాను ప్రమాదం

బొంబాయి, నవంబరు 16 : బొంబాయిని సంక్షోభితం చేయగలదని భావించబడిన తీవ్రమయిన తుఫాను బొంబాయితీర్పు దాటిందని, యిప్పుడు గుజరాత్‌లోని కాంబే అఖాతంలోగా యిది పయనిస్తున్నదని, కొలాబాలోని వాతావరణ పరిశోధనాలయం నేటిరాత్రి తొమ్మిదిగంటలకు ప్రకటించింది.

తుఫాను బలహీనపడిందని, అది ఉత్తర దిశగా పయనిస్తున్నదని పరిశోధనాలయం అంతకుముందు తెలియజేసింది.

బొంబాయి నగరంలో ఈదురుగాలులువీచబోవని కూడా వాతావరణ పరిశోధనాలయం తెలిపింది. నగరానికి తీవ్రమయిన తుఫాను తాకిడి తగులుతుందని అంతకుముందు భావించడం జరిగింది.

తుఫాను బొంబాయికి 250 కిలోమీటర్ల దూరాన ఉన్నట్టు, నేటి ఉదయం భావించబడినప్పటి నుంచి అధికారులు సార్వత్రిక హెచ్చరికలు చేశారు.

బొంబాయి నగరానికి తగిలవలసిన పెనుగాలుల తాకిడి గుజరాత్‌లోని జునాగఢ్, అమ్రేలి, భావనగర్‌లకు తగులుతుందని కొలాబా వాతావరణ పరిశోధనాలయం తెలియజేసింది.

ఎనిమిది మీటర్ల వరకు అలలు ఎగిసిపడుతూ సముద్రంలో అతి కల్లోలితంగా వుండే వీలున్నది గనుక తుఫాను పయనించే మార్గంలో నౌకా, చమురు స్థావరాలను, నౌకలను హెచ్చరించడం జరిగింది.

—o:o—

రాష్ట్రపతితో ప్రధాని సమావేశం

న్యూఢిల్లీ, నవంబరు 16 : ప్రధాన మంత్రి శ్రీ జగ్‌జీవన్ రామ్ నేడు రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డితో సమావేశం జరిపారు.

బరోడా క్రికెట్ పోటీ: పాకిస్తాన్ 7 వికెట్లకు 191 పరుగులు

బరోడా, నవంబరు 16 : పాకిస్తాన్ జట్టుకు, బోర్డు ప్రెసిడెంట్ జట్టుకు ఇక్కడ ప్రారంభమైన 3 రోజుల క్రికెట్ పోటీలో నేడు మొదటిరోజున ఆటముగిసేసమయానికి పాకిస్తాన్ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 7 వికెట్ల నష్టానికి 191 పరుగులు చేసింది. ముదస్సర్ నాజర్ 76 పరుగులతోనూ, ఇక్బాల్‌కాసిమ్ 2 పరుగులతోనూ అవుటుకాకుండా వున్నారు.

బోర్డు ప్రెసిడెంట్ జట్టు ఇవులింగుతో యోగరాజ 3 వికెట్లు, పాటిల్, భట్టాచార్జీలు చెరో వికెట్లు, శుక్లా రెండు వికెట్లు తీసుకున్నారు.

స్కోరు వివరాలు :—

పాకిస్తాన్ మొదటి ఇన్నింగ్స్ : తంతీర్ మార్జా—0, సాదిక్‌మహమ్మద్—0, మాజిద్ ఖాన్—58, జావేద్‌మియాందాద్—0, వాసిమ్ రాజా—23, ముదస్సర్‌నాజర్ [నాట్‌అవుట్] —76, వాసిమ్‌భారి—17, ఇక్బాల్‌కాసిం [నాట్‌అవుట్]—2, ఇతరం—14, మొత్తం [7 వికెట్లకు] —191.

శ్రీమతి గాంధి విజ్ఞప్తి

దళితవర్గాల ఉన్నతికై సుస్థిర ప్రభుత్వ స్థాపనకు యువజనుల తోడ్పాటు

(ఆంధ్రపత్రిక ప్రత్యేక ప్రతినిధి)

ఖమ్మం, నవంబరు 16: దేశంలోసుస్థిర ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి యువకులు, విద్యార్థులు సహకరించాలనీ, బలహీన భారత కాంగ్రెస్(బ)అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధి నేడు పిలుపునిచ్చారు.

కేంద్రంలో గతంలో జనతా ప్రభుత్వం, ప్రస్తుతంలోక్‌దళ్ అధికారంలో ఉండడంవల్ల పెట్టుబడిదారులకు, మతతత్వ శక్తులకు బలం పెరిగిందని, దీని వల్ల దేశం బలహీన పడిందని ఆమెఅన్నారు.

పేదలు, గిరిజన, గిరుదళ్గుణ, కార్మికులు మహిళలు ఇతర బలహీన వర్గాల హక్కులు పరిరక్షించడానికే, కేంద్రంలో సుస్థిర ప్రభుత్వం ఏర్పడాలని ఆమె అన్నారు.

ఇక్కడి పెట్రోలియం గార్డ్స్‌లో జరిగిన బహిరంగ సభలో శ్రీమతి గాంధి ప్రసంగిస్తూ, దేశ పరిస్థితి ఎంత బలహీనం అయిందని, ధరలు పెరుగడం వల్ల బలహీన వర్గాలు, మధ్య తరగతి వర్గాలు అనేక ఇబ్బందులు పడుతున్నాయని ఆమె అన్నారు.

జనతా పార్టీ 1977 లో జాతీయ అధికారంలోకి వస్తుందని కాని ఆ పార్టీ అధికారంలో నిలవ లేక పోయిందని, ఆ పార్టీ అంతఃకలహాలతో కిట్టు విట్లాడిందని, అటువంటి పార్టీ దేశాన్ని ఏలాలనుకుంటే తీసుకు రాగలదని ఆమె ప్రశ్నించారు. ఆ పార్టీ ఒక్క రాష్ట్రాన్ని కూడా అవలు పరచలేక పోయిందని ఆమె అన్నారు.

వ్యవసాయ దారులు తమ పంటలను లక్కువ ధరలకు అమ్మిన తరువాతనే సబ్సిడీ ధర ప్రకటన జరుగుతున్నదని, ఇందువల్ల రైతాంగానికి ఏ మాత్రం లాభం లేదని, మధ్య దళారులు, మిల్లర్లని యువజనులకు మేలు కలుగుతుందని ఆమె అన్నారు.

ప్రస్తుత ప్రభుత్వం కార్మికులకు హెచ్చుగా సహాయం చేస్తున్నదని ఏమీలేదని, అయితే పబ్లిక్ ఎన్నికల సంప్రదాయాలకై చేసిన నారాయణ బోనస్ వంటివి ప్రకటన చేయడం జరుగుతున్నదని శ్రీమతి గాంధి అన్నారు.

జనసంఘం, ఆర్. ఎస్. ఎస్. లు పూర్తిగా జనతా పార్టీని నాశం చేసుకోవాలని లోక్‌దళ్ జనతా పార్టీలకు లేదు లేదని, ఆమె అన్నారు. పరిజనుల పై అత్యాచారాలు జరుగుతున్నాయని వార్తలు జరుగుతున్నవి అత్యాచారాలను నివారించడం, ఇందిరాగాంధి పై మాత్రమే నివారణ జరగవలసిన దని ఆమె అన్నారు.

గరీబీ హటావో కార్యక్రమం క్రింద తమ ప్రభుత్వం, చేపట్టిన, కార్యక్రమం మంచి ఫలితాలను ఇచ్చింది. కాని అది పూర్తి కాలేదని, తమ ప్రభుత్వం గనుక ఇంకా రెండు సంవత్సరాలు అధికారంలో ఉండి ఉన్నట్లయితే ఆ అభివృద్ధి కార్యక్రమాన్ని పూర్తి చేసి ఉండేదారమనిఆమె అన్నారు. జనతా ప్రభుత్వం పరయాంలో బలహీన వర్గాలకు జరిగిన నష్టం జరిగిందని జనతా పార్టీ, లోక్‌దళ్, ఆఖరు కమ్యూనిస్టు పార్టీలకు ఏక సూత్రం కార్యక్రమం ఒక్కటే ఉందని, అది ఇందిర పటావో అని ఆమె అన్నారు.

తమను స్థానిమంలో దింపి జనతాపార్టీ వారు ఏమి సాధించారని ఆమె ప్రశ్నిస్తూ దేశంలో సంక్షోభాన్ని సృష్టించారని, వారు ఏ విధంలోనూ విజయం సాధించలేక పోయారని, శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ భారత దేశానికి విదేశాలలో సంపాదించి పెట్టిన కీర్తి ప్రతిష్ఠలను జనతా ప్రభుత్వం వారు దెబ్బ తీశారని అన్నారు.

అంతకు ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి డా. చెన్నారెడ్డి మాట్లాడుతూ ఈ ఎన్నికలు సాధారణ ఎన్నికలు కావని, దేశ ప్రతి నోటు ఇందిరా గాంధి ప్రధాన మంత్రి అవడానికి తోడ్పడతాయని, అన్నారు.

శ్రీమతి గాంధి చేతుల మీదుగా ముఖ్యమంత్రి అయిన ఈ చిల్లాకు చెందిన వారుకుడు ఇతర పార్టీలవారిని చేరి ఇందిరాకాంగ్రెస్ పార్టీలోనికి పోడిస్తానని ప్రగల్భాలు పలుకుతున్నారని అటువంటి వారి ప్రగల్భాలకు పత్రికల వారు ప్రాముఖ్యం ఇస్తున్నారని ఈ విషయాన్ని ఖమ్మంజిల్లా ప్రజలు గ్రహించాలని కోరారు. గత రెండు సార్లు జిల్లాలో దేశంలో రెండు ప్రభుత్వాలు మారినాయని, దేశంలో అనిశ్చిత వాతావరణం ఏర్పడిందని కాబట్టి కేంద్రంలో సుస్థిర ప్రభుత్వం ఏర్పాటు కావాలంటే ఇందిరాగాంధి నాయకత్వం అవసరమని ఆయన అన్నారు.



16వ తేదీ ఉదయం కాళేశ్వరరావుమార్కెట్ బ్రిడ్జి ప్రాంతంలో సిటీబస్సుపై కొందరు రాళ్ళు రువ్విన కారణంగా పట్టణంలో బస్సులు నిలిపి ఏలూరు రోడ్డుపై రాకపోకలు సాగకుండా రోడ్డుకు అడ్డంగా పెట్టినదృశ్యం.

"ముందు బాగా నవరం చేయించుకుని, గడ్డం గీసుకుని, బటులు మార్చుకుని రా. అప్పుడు నీకు 'సీటు' ఇప్పిస్తాను!"

విజయవాడలో సిటీ బస్సుల బంద్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, నవంబరు 16 : నేడిక్కడ ప్రవేటు సిటీబస్సుల వారు తమ వాహనాలను కొన్నిముఖ్యమైన కూడలి ప్రాంతాల్లో అడ్డదిడంగా నిలిపివేయడంతో ఆర్.టి.సి బస్సులు, దూర ప్రాంతాలకు పోయే బస్సులు, ఇతర వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది.

ఈ ఉదయం కె.టి.ఎస్. కళాశాల వద్ద బస్ స్టాపింగ్ ఉండాలంటూ విద్యార్థులుఆందోళనచేశారు. కొంతసేపు బస్సులునిలిపివేయాయి. పోలీసులు వచ్చి, అక్కడ స్టాపింగ్ ఏర్పాటు చేయిస్తామని చెప్పి పరిస్థితిని సర్దుబాటు చేశారు.

తరువాత కొంత సేపటికి కాళేశ్వరరావు మార్కెట్, లోయబ్రిడ్జి ప్రభుత్వ లయోలా కళాశాల ప్రాంతాల్లో కొన్ని బస్సుల అద్దాలు దెబ్బలకు గురైనాయి. ఈ సంఘటనలో తమకు సంబంధం లేదని విద్యార్థులు చెబుతున్నారు. ఇది జరిగిన అనంతరం తమకు రక్షణ లేనందున సిటీబస్సుల సిబ్బంది, ఆర్. టి. సి. బస్సు స్టాండ్ వద్ద, లక్ష్మీటాకీస్ సెంటరు వద్ద, మరికొన్ని చోట్ల బస్సులను అడ్డదిడ్డంగా ఆపివేశారు. పోలీసులు వాటినిరోడ్డు పక్కకు నెట్టించి వేశారు. తరువాత కొన్ని బస్సులు బెంజి సెంటర్ వద్ద వాలుగు రోడ్డులోను అడ్డంగా వాహనాలను నిలిపివేశారు. దానితో పెచ్చు పోయి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

ఇదంతా జరుగుతున్న సమయంలో ఇటు సంధినగరం స్టేషన్ ఒకటి రెండు బస్సులు సామాన్యంగా నడిచాయి.

200 స్థానాలకు కాంగ్రెస్ పోటీ

న్యూఢిల్లీ, నవంబర్ 16 : లోక్‌సభకు జరగనున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరఫున సుమారు రెండువందల మంది పోటీ చేస్తారని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దేవరాజ అర్స్ నేడిక్కడ ప్రకటించారు.

శ్రీ అర్స్, ఉపప్రధాని శ్రీ చవాన్ నేడు ప్రధాని శ్రీ చరణ్‌సింగ్‌ను కలుసుకుని, కాంగ్రెస్—తోడ్‌దళ్ కూటమి పద్నాలుగుమధ్య సీట్ల, షేరింగ్‌పును గురించి చర్చించారు.

సీట్ల పంపిణీ గురించి కాంగ్రెస్ నాయకులతో చర్చించడానికి మా ప్రతినిధిని పంపవలసిందని శ్రీ చరణ్‌సింగ్‌ను తాను శ్రీ చవాన్ కోరామని, వివాదగ్రస్తమయిన సీట్ల విషయంలో పరిష్కారం తమకు, శ్రీ చరణ్‌సింగ్‌కు వదలివేయబడిందని శ్రీ అర్స్ పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ చెప్పారని.

కాంగ్రెస్ కార్యవర్గం నేడిక్కడ సమావేశమై ఎన్నికల వ్యూహం, కూటమి భాగస్వామ్య పక్షాల మధ్య రాష్ట్రాలలో సీట్లపర్పు బాట్లు, సమష్టి ఎన్నికల ప్రణాళిక గురించి మూడు గంటలసేపు చర్చించింది.

ఎన్నికల ప్రణాళిక విషయంలో తలెత్తిన అభిప్రాయ భేదాలలో రెండు మూడు అంశాలు మినహా మిగిలినవాటిని పరిష్కరించుకోవడం జరిగిందని శ్రీ అర్స్ తెలిపారు. పారిశ్రామిక విధానం, ప్రభుత్వ రంగం మీద దృష్టిపథం, వాటి విస్తరణ సమస్య విషయంలో ఈ అభిప్రాయ భేదాలున్నాయని ఆయన అన్నారు.

దేశంలో నడుస్తున్న ప్రభుత్వ రంగం సంస్థలను ప్రైవేటు సంస్థలకు అప్పగించాలన్న ప్రధాని అభిప్రాయంతో కాంగ్రెస్ పరిపూర్ణంగా ఏకీభవించడం లేదు.

—o:o—

కేంద్ర మంత్రివర్గ సమావేశం వాయిదా

న్యూఢిల్లీ, నవంబరు 16 : నేడు జరుగవలసిన కేంద్రమంత్రివర్గ సమావేశం ఏదో కారణానికి వాయిదా పడింది. ఈ సమావేశం నవంబరు 23న జరుగగలదని భావిస్తున్నారు.

—ooo—

కాకినాడలో భారీవర్షాలు

కాకినాడ, నవంబర్ 16 : వాయుగుండం ప్రభావంవల్ల కాకినాడలో నిన్నటి నుంచి తెరిపి లేకుండా వర్షం పడుతోంది. నేడు ఉదయం 8—30 గంటలలో అంతకుముందు 24 గంటల కాలంలో కాకినాడలో 17 మిల్లీమీటర్ల వర్షం పడినట్టు వితార్డు లయింది.

నిన్న బందరులో 3.8 సెంటీమీటర్ల వర్షం పడినట్టు బందరునుంచి వచ్చిన వార్త తెలుపుతోంది.

దాసుకు సి.ఎస్.డి.మంత్రుల మద్దతు కొనసాగింపు

లక్నో, నవంబరు 16 : ఉత్తరప్రదేశ్ ప్రభుత్వంలో సి. ఎస్. డి. కి చెందిన మంత్రులు ఒకటి రెండురోజుల్లో తమ పదవులకు రాజీనామాలిచ్చి ఇందిరాకాంగ్రెస్‌లో చేరిన తర్వాత కూడా ముఖ్యమంత్రి శ్రీ దాస్‌కు తమ మద్దతు కొనసాగిస్తారు.

పశు సంవర్ధక శాఖామంత్రి శ్రీ ఎం. ఎ. హమీద్ నేడిక్కడ పత్రికావిలేఖరులతోమాట్లాడుతూ ఈ విషయం ప్రకటించారు.

ముఖ్యమంత్రి శ్రీ బనార్సీదాస్‌కు ఆదివారం సభలో స్పష్టమయిన మెజారిటీ వున్నందున రాష్ట్రంలో మధ్యంతర ఎన్నికలు జరపవలసిన అవసరంలేదని శ్రీ హమీద్ ధృవీకరించారు.

సి. ఎస్. డి. మంత్రులలో బాటు, ఆ పార్టీకి చెందని మరొక మంత్రి కూడా రాజీనామా చేస్తారని ఆయన చెప్పారు.

42వ రాజ్యాంగ సవరణపై సుప్రీంకోర్టు తీర్పువాయిదా

న్యూఢిల్లీ, నవంబర్ 16 : ప్రధానమంత్రి హక్కుల పర్యవేక్షణ స్థానాన్ని తగ్గించి, మార్గదర్శక సూత్రాలకు రోజడినట్టి దానిగా చేసే 42వ రాజ్యాంగసవరణను చేసే అధికారం పార్లమెంటుకున్నదా లేదా అనేవిషయానికై సుప్రీంకోర్టు నేడు తమ నిర్ణయాన్ని నిరిపిడించింది.

ప్రధానన్యాయమూర్తి శ్రీ వై. వి. చంద్రచూడ్ నాయకత్వంలో ఎదుగుతున్న న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం అన్నారు 22 మంది న్యాయవాదులపాటు బాధియం చేయబడిన ఆర్గనిమిల్లర్ తర్పున శ్రీ పాల్కీవాలా చేసిన వాదాలను, దానికి ప్రభుత్వం తరఫున చేయబడ్డ ప్రతివాదాలను విన్నది.

రాజ్యాంగపు మౌలిక స్వరూపాన్ని మార్చరాదని సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన తర్వాత కూడా ప్రభుత్వం ఈ సవరణ చేయడం ఎమర్జన్సీ కాలంలో ప్రభుత్వ దురుసుతనాన్ని సూచిస్తుందనేది శ్రీ పాల్కీవాలా వాదన సారాంశం.

గుజరాత్ జనతాలో రచ్చరచ్చలు

అహ్మదాబాద్, నవంబరు 16: గుజరాత్ జనతాపార్టీ ఉపాధ్యక్షులు శ్రీ వల్లభ్‌భాయ్ పటేల్ మరు ప్రధాని శ్రీ చరణ్‌సింగ్‌తో అయినకు గల సన్నిహిత సంబంధం దృష్ట్యా పార్టీనుంచి బహిష్కరించాలని పార్టీ సీనియర్ నాయకుడొకరుకోరడంతో కలతలతో నిండిన రాష్ట్ర జనతా పార్టీకి మరొక దెబ్బ తగిలింది.

శ్రీ పటేల్ నిన్న శ్రీ చరణ్‌సింగ్‌వెంట కోస్లి ఎన్నికల ప్రచార సభలకు పోయారయ్యారు. ఆ తర్వాత ప్రత్యేక విమానములో ఆయనతో కలిసి ఢిల్లీ వెళ్లారు.

ఢిల్లీ హైకోర్టు తీర్పు

బిల్లా, రంగాల మరణ శిక్ష ధృవీకరణ

న్యూఢిల్లీ, నవంబరు 16 : గత సంవత్సరం ఆగస్టు నెలలో ఇక్కడ గీతాచోప్రా అనే బాలికను మానభంగం చేసి, ఆమెన ఆమె సోదరుడు సంజయ్‌ను దారుణంగా హత్య చేసిన బిల్లా, రంగాలకు విధించబడిన మరణ శిక్షను ఢిల్లీ హైకోర్టు నేడు ధృవీకరించింది.

ఈ కేసులో నేరాన్నిగాని, నేరస్తుల్ని గాని చూస్తుంటే, వారిద్దర్నీ నిర్మూలిస్తేగాని తప్ప సమాజానికి రక్షణ కలగదన్న భావం ఒప్పుకుంద కలిగి తీరుతుందని ఈ కేసు నివారించిన డివిజను బెంచి న్యాయమూర్తులు శ్రీ వి. డి. మిశ్రా, శ్రీ ఎస్. ఎస్. గిల్ లు తమ 128 పేజీల తీర్పులో పేర్కొన్నారు. ఈ నేరస్తులకు మరణ శిక్ష కాక మరే శిక్ష విధించినా న్యాయం పూర్తిగా జరగనట్టే నని వారు పేర్కొన్నారు.

నేరుమోపిన బొంబాయి నేరస్తులైన బిల్లా, రంగాలు గత సంవత్సరం సెప్టెంబరులో అరెస్టయిన దగ్గర నుండీ తిహారీ జైలులో ఉన్నారు. నేడు తీర్పు యిచ్చే సమయంలో వారు హైకోర్టులో హాజరు కాలేదు.

వయసులో చిన్నవారైనప్పటికీ బిల్లా రంగాలు ఎంతో కాలంగా పెద్ద పెద్ద నేరాలు చేస్తున్నారని, 78 ఆగస్టు 26వ తేదీ సాయంత్రం గోలేదాఖానా సమీపంలో అమానుషంగా హత్య చేయడానికి కూడా వారు వెనుకాడలేదని కోర్టు పేర్కొన్నది.

మానభంగం నేరాన్ని అంగీకరిస్తూ, హత్యా నేరాన్ని ఒకరొకై ఒకరు నెడుతూ బిల్లా రంగాలిద్దరు చేసిన ప్రకటనలు పోలీసులు నిర్బంధం గాని, బెదరింపుగాని లేకుండా వారంతటవారు చేసినవేనని న్యాయమూర్తులు తెలియజేశారు.

సెషన్స్‌కోర్టు బిల్లా అపహరణ, మానభంగం, హత్యా నేరారోపణపై విధించిన మరణశిక్షను ఢిల్లీ హైకోర్టు నేడు ధృవీకరించింది. ఉరితీయడం ద్వారా ఈ మరణ శిక్ష అమలు చేస్తారు.

న్యాయమూర్తి శ్రీ మిశ్రా తీర్పులో భాగాలు చదువుతూ ఈ కేసులోని పరిస్థితులలో వాస్తవానికి హత్య ఎవరు చేశారన్నది పరిగణనలోకి రాదని, బిల్లా అపహరణ ద్వారా డబ్బు గుంజడమాను తాము చేసిన

(మిగతా 8 వ పేజీలో)

కిసాన్ వ్యవసాయ శిక్షణా కేంద్రము
Recognised by the Govt. of A. P.
పోస్టులు అప్పుపూర్ల వెనుక, నాంపల్లి, హైదరాబాద్—500001
PASS BY CORRESPONDENCE COURSE of
Field Asst., Sub Asst.,
Garden Supervisors Training

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపు Recognise చేయబడి వున్నదగిన శిక్షణ కేంద్రము. ఇందు Agriculture Lower Grade 5 మార్కులు శిక్షణ పొంది A. P. Director of Technical Board వారు నిర్వహించే పరీక్షలకు హాజరు అగుదురు. ఇతర ప్రాంతములందు గల వారికోసము Postal Correspondence Course ద్వారా ప్రవేశ పెట్టి ఇంటి శిక్షణ పొందువారి వద్ద నుండి ఏ విధమైన Tution Fee తీసుకోబడదు. శిక్షణ పూర్తి చేసిన వెంటనే ప్రభుత్వ పరీక్షలు రాయ. శిక్షణ కేంద్రములలో జరుపబడును. కనీసం 7 తరగతి ఉత్తీర్ణులు S. S. C., Inter అయిన స్త్రీలు, పురుషులు దరఖాస్తులు పెట్టుకొనవచ్చును. వయోపరిమితి లేదు.

ప్రభుత్వ పరీక్షలు ఉత్తీర్ణులు అయిన విద్య పైన తెలుపబడిన శాఖలు ప్రభుత్వ వ్యవసాయ శాఖలలోను, పంచాయితీ సమితులలోను చక్కని ఉద్యోగములు పొంది నెలకు రూ. 450 వే నుండి పొందవచ్చును.

Regular శిక్షణ పొందుటకు కూడా దరఖాస్తులు స్వీకరించబడును. నిర్ణీత దరఖాస్తులకు, వివరములకు పై చిరునామాకు రూ. 2/- చెల్లించినా, M. O. వారాగాని 15 రోజులలో పంపబడును. మేనేజింగ్ ట్రస్టీ.

దక్షిణ మధ్య రైల్వే

టెండరునోటీసు నం. 8/DL/1979వ సవరణనెం 1

ఎనోరు WDS—4 నమూనా గల 1000 టోన్లు, 20వ సెలవుంబుకుగాను విజయవాడవద్ద నిర్మించబడెవ్వన డీజిల్‌తో ఎల్.ఎం.జి. సర్వీసు కొరకు 8 సర్ ఎల్గాపులింగ్ డిపోను ఎడగొట్టి, దాని లిగి డబుల్ లైన్ జూర్నల్ బాక్సులతో WDM —2 టైపు సెడ్యూలు సెడ్‌గా నిర్మించుటకు

పని సుమారు విలువ—రు 92000/—.

ధరావతు డిపాజిట్టు—రు 2300/—

పై పనికి టెండర్లు స్వీకరించు తేదీని 5—12—79 సా 3—00 గంటల వరకు పొడిగించబడినది. టెండర్లు లభించే తేదీ 3—12—79న సా 3—30 గం.కు తెరువబడును. టెండరుఫారములు పోస్టు ద్వారా 30—11—79 వరకు, స్వయంగా 3—12—79 తేది సా. 5—00 గం వరకు జనరేయబడును. ధరావతును 5—12—79 వ 2—00గం లోపు చెల్లించవలెను పై ఒరిజినల్ టెండరు నోటీసులో పేర్కొన్న యితర షరతులలో ఎట్టి మార్పులేదు.

డివిజినల్ ఇంజినీర్.

pub. 341/79—80 డర్లింగ్—విజయవాడ.

భారతీ ఆహార సంస్థ

రీజనల్ ఆఫీసు: 10-2-2. ఏ. ఏ. గార్డ్స్, హైదరాబాద్-500004.

టెండరు: ఇంజినీరింగ్: 25[1001]/78—79/అన్నిలీన్/బిక్కవోలు—సివిల్ పని

ఆంధ్రప్రదేశ్, తూర్పు గోదావరి జిల్లా, బిక్కవోలు ఫుడ్ కార్పొరేషన్ డిపో వద్ద అనుబంధ నిర్మాణములను నిర్మించుట కొరకు ఏ పి డబ్ల్యు డి / రాష్ట్ర పి డబ్ల్యు డి / కైట్లేస్ / ఎం. యి. ఎస్ / పబ్లిక్ రంగములకు చెందిన గుర్తింపబడి, తగిన తరగతులకు చెందిన కంట్రాక్టర్ల నుండి సీలువేసిన పర్సంటేజి రేటు టెండర్లు కోరబడుచున్నవి. అంచనా విలువ రు. 4,25,555—00. పనిప్రారంభించవలసిన కాలము ఎనిమిది నెలలు.

టెండరు ఫారములు [ఇతరులకు మార్చుకొనరాదు] రు. 35—60 వంతున [తిరిగి ఇమ్మనుట] "Deputy Manager (Engg) / Food Corporation of India, Hyderabad" పేర్లు డిమాండు డ్రాఫ్టు ద్వారా చెల్లించి అన్ని పని రోజుల లోనూ ఉ. 11 గంటల నుండి సా. 4 గంటల మధ్య తేది 27—11—79 వరకు పై అడ్రసు నుండి పొందవచ్చును.

భర్తీ చేసిన టెండర్లతో ధరావతుగా రు. 10,640 అను "Deputy Manager (Engg) Food Corporation of India, Hyderabad" వారి పేర్న ఏదేని షెడ్యూలు బ్యాంకుపై డ్రా చేసిన డిమాండు డ్రాఫ్టును జతపర్చి పై అడ్రసుకు 30—11—79 సా. 2—30 గంటలలోగా అందుకున్న పరచవలెను సదరు టెండర్లు అదేరోజు సా. 2-45 గంటలకు తెరువబడును. ధరావతు జతపర్చని టెండర్లను మరియు షరతులలో కూడిన టెండర్లను అంగీకరించరు.

టెండర్లకు టెండరు ఫారములు విక్రయించుటకు ముందుగా వారు తమ ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేట్‌ను, ఇప్పటివరకు నిర్వహించిన పనుల వివరములు, ప్రస్తుతం నిర్వహిస్తున్న పనులు, వాటి విలువ, రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన అటెస్టెడ్‌కాపీని దాఖలు చేయవలెను. డిప్యూటీ మేనేజరి [ఇంజినీరింగ్]

పురపాలక సంఘ కార్యాలయము, మదనపల్లె

నె. కి. నెం. 2333/ఇ/79. తేది: 30—10—79.

టెండరు నోటీసు

ఈ దిగువ కమురరిచి పనిచేయుటకుగాను మునిసిపల్ రిజిస్టర్డ్ కంట్రాక్టర్ల నుండి ధరావతులతో మా సీలువేయబడిన టెండర్లు 10—12—79 తేది సాయంత్రము 4—00 గంటలవరకు మదనపల్లె మునిసిపల్ కమిషనరుగారిచేగాని లేక వారిచే అనుమతి పొందినవారిచేగాని స్వీకరించబడి, వదరు టెండర్లు అదేరోజు సాయంత్రము 4—30 గంటలకు హాజరైన కంట్రాక్టర్ల సమక్షములో తెరువబడును. టెండరు షెడ్యూలు ఫారములు తేది 7—12—79 తేది సాయంత్రము 4—00 గంటలవరకు విక్రయించిన రుసుము మునిసిపల్ ఖజానాలో చెల్లించి పొందవచ్చును. మిగత విషయములు ఆఫీసు పనిచేయు వేళలో వచ్చి తెలుసుకోవచ్చును. ధరావతు మొత్తం మరియు షెడ్యూలు ఫారం వెల లెక్కము కూడ మునిసిపల్ ఖజానాలో చెల్లించుటయినది.

పనుల వివరములు

పనుల నెం.	పనియొక్క పేరు	అంచనా అంచనా	ధరావతు	షెడ్యూలు ఫారంవెల
1.	పురపాలక సంఘమునకు చెందిన వివిధ వీధులలో నిర్మించబడిన వినియోగపు భవనములకు విద్యుత్‌సరఫరా పరికరములు అంచనా ప్రకారము అమర్చుట.	41,200	2,060	25—00

(సం పి. వి. కృష్ణయ్య,
కమిషనరు మరియు ప్రత్యేక అధికారి.

DIPR No. 79/Advt. C5/79

Andhra Pradesh State Electricity Board

టెండరు నోటీసు (తిరిగి పిలువు-1)

Proceedings No. CCK/322/F 760/79 Dt 3-11-79

ఈ క్రింది పనిచేయుటకు 3 వ తరగతి మరియు ఆపైన తరగతిలోగల రిజిస్టరైన కాంట్రాక్టర్లనుండి సీలువేసిన టెండర్లు లూ క్రింద తెలిపిన తేదీవరకటి డిప్యూటీ సెక్రటరీ (టెండర్ మీటింగ్స్) ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీబోర్డు 1 వ అంతస్తు, విద్యుత్ భవన్ హైదరాబాదు—500049 వారికిచేరునట్లు కోరబడుచున్నవి. భవనముల నిర్మాణానికి అవసరమైన పరికరములు మరియు అనుభాగాల కాంట్రాక్టర్లు మాత్రమే దరఖాస్తు చేయవలెను.

పనిపేరు:— తూర్పు గోదావరిజిల్లా, రాజమండ్రి సబ్‌స్టేషన్‌లో 220/132 కె. వి. కంట్రోల్ హౌస్‌ను పాడిగించుట.

పనిపూర్తికి గడువు—6 నెలలు. మరియు కాంట్రాక్టు విధానం— లంప్‌సం—టెండరు షెడ్యూల్లు తేది: 3—12—1979 నుండి 18—12—79 వరకు పని గంటలయందు జారీచేయబడును. టెండర్లు తేది 27—12—1979 నాడు సా 2 గం వరకు అందుకొనబడి, అదేరోజున మ. 3 00 గం. లకు సూపరింటెండింగ్ ఇంజినీర్, (సివిల్ అండ్ డిజైన్స్) వారిచే ఆ సమయంలో హాజరుకాగోరు టెండరుదారులు లేదా వారి అధికార ప్రతినిధుల సమక్షంలో తెరువబడును.

అర్హతగల టెండరుదారులు టెండరు షెడ్యూల్లను సూపరింటెండింగ్ ఇంజినీర్—సివిల్ అండ్ డిజైన్స్) వారి కార్యాలయం, 1 వ అంతస్తు విద్యుత్‌సౌధ, హైదరాబాద్—500049 వారినుండి నెలు 1 టికి రు. 52—25 వెలించి తేది: 3—12—79 నుండి 18—12—79 వరకు అనగా పనిగంటలయందు వ్రయుంగాని, లేదా నెలు 1 కి రూ. 72—25 చెలువ "ఎస్ ఆఫీసర్, ఏ. పి. స్టేట్ ఎలక్ట్రిసిటీబోర్డు, హైదరాబాద్"వారి పేరు మీద పైన పేర్కొన్న పనికి సంబంధించిన డిమాండు డ్రాఫ్టు రూపంలో చెల్లించి నేరుగా వారి ద్వారా పొందవచ్చును. ఇట్లు నేరుగా పంపబడిన టెండరు షెడ్యూళ్ళు ఆ రూపంలోనే అంగీకరించబడవు. లేదా అందకపోయినను వి. పి. పి. స్టేట్ ఎలక్ట్రిసిటీబోర్డు వివిధపైన బాధ్యత వహించదు.

ఒకసారి చెల్లించిన టెండరు షెడ్యూల్లు ఇతరులకు మార్చరాదు. పైన పేర్కొన్న టెండరు షెడ్యూల్లు ఆ రూపంలోనే పూరించి సంతకం చేసి సీలువేసి పై అడ్రసులో ఇంజినీర్ (సివిల్ అండ్ డిజైన్స్), 1వ అంతస్తు, విద్యుత్‌సౌధ, హైదరాబాద్—500049వారి నుండి ఆఫీసు పనివేళల యందు పొందవచ్చును.

టెండర్ నెం. 30506,Ev n 246,204,107 (సం కె. రామకృష్ణారావు,
తంతి V DYUT SAKTI సివిల్ ఇంజినీర్ (ప్రాజెక్టు)
TELX H. D. 3 8

కోయంబత్తూరు జిల్లాలో దొంగనోట ముద్రణ: ఇద్దరు అరెస్టు

కోయంబత్తూరు, నవంబరు 16 : కోయంబత్తూరుజిల్లా [illegible] లో దొంగ కరెన్సీనోట్లు [illegible] ముఠాను పట్టుకున్న ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు.

దొంగ కరెన్సీనోట్లు ముద్రించడానికి సంబంధించిన ప్లేటు—బ్లాకులు, కెమెరా, కెమికల్సు మొదలయినవి కూడ స్వాధీనం చేసుకున్నారు.

అరెస్టు అయిన వారిలో ఒకరు ప్రభుత్వ ఉన్నత పోటలలో డ్రయింగు మాస్టరు, మరొకరు వైద్యులు. ఈయనకు లోగడ దొంగ కరెన్సీ నోట్లు ముద్రణలో సంబంధం ఉంది. ఈ ముఠాకు సంబంధించిన ఇతరులకోసం అన్వేషణ సాగుతోంది.

సి. ఐ. ఎ. తో కేంద్ర మంత్రి సంబంధాలు

న్యూఢిల్లీ, నవంబరు 16 : 1971లో బంగ్లాదేశ్ సంక్షోభం సందర్భంలో భారత్‌లోని కేంద్ర మంత్రివర్గం తమ ఏజెంటుగా చెప్పబడుతున్న వ్యక్తితో ప్రాణ గండం పిర్యాదిందని సి. ఐ. ఏ. వారు భావించారు.

అధ్యక్షుడు నిక్సన్‌కు సి. ఐ. ఏ. వారు సమర్పించిన నివేదిక బయటి వారికి తెలిసిన తరువాత ఈ భయం ఏర్పడింది.

రహస్యాలు దాచిన మనిషి అన్న గ్రంథంలో ఈ విషయం పొందుపరచబడింది.

శ్రీ థామస్ బర్స్ దీనిని రచించారు. ఈ గ్రంథం విషయం ఇటీవల ఒక బహిరంగ సభలో శ్రీమతి గాంధి ప్రస్తావించారు. మంత్రివర్గంలోని ఒకరితో గల సంబంధాల విషయం పుస్తకంలో గల దానిని విన్న పత్రికలకు తెలియజేశారు. దేశ వ్యవహారాల మంత్రి శ్రీ ఎన్. ఎల్. మిశ్రా అదేరాత్రి మేరకు ఇలా చేయడం జరిగిందట.

పైన పేర్కొన్న గ్రంథాన్ని అనుసరించి సి. ఐ. ఏ. పెద్దలకి పూర్తిగా అనుగుణం కాదని తెలుస్తున్నది.

—:o:—

శంకర్ పోటీలలో విజేతలకు రాష్ట్రపతిచే బహుమతీ ప్రదానం

న్యూఢిల్లీ, నవంబర్ 16 : శంకర్ అంతర్జాతీయ బాలల పోటీలలో విజేతలకు రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి బహుమతులను అందజేశారు.

72 దేశాలకు చెందిన బాలలకు రాష్ట్రపతి 832 బహుమతులను అందజేశారు

వర్ణ చిత్రకళ గ్రహీత అనితాదే ఈ పత్రికకు అధ్యక్షత వహించింది. పిల్లల కోసం చేస్తున్న దానికన్నా చెబుతున్నది ఎక్కువగా ఉంటోందని ఆ బాలిక వ్యాఖ్యానించింది.

హంగరీకి చెందిన పదకొండేళ్ల బోర్బర వోల్సోన్, కెనడాకు చెందిన సునీల్ కామన్‌కు రాబిల్లా పరుసగా రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి స్వర్ణ పతకాలను ఉత్తమ చిత్రానికి ఉత్తమ రచనను గెలుచుకున్నారు.

ఆంధ్రాబ్యాంకు సిబ్బంది సమ్మె

విజయవాడ, నవంబరు 16 కృష్ణా గుంటూరు జిల్లాల్లోని ఆంధ్రా బ్యాంకు సిబ్బంది 14న ఒకరోజు సమ్మె చేశారు. బ్యాంకు ఎదుట ప్రదర్శనలు జరిపారు. సర్వశ్రీ ప్రభాకరరావు, వాగ్వీశ్వరరావు, లక్ష్మీప్రసాద్, అనిల్ కుమార్, సిబ్బంది నుద్దేశించి ప్రసంగించారు.

కావలెను

10వ తరగతి ఇంగ్లీషు బోధించుటకు నెల 1కి రు 450 జీతముపై కర్నూలు. బి. యిడియు కావలెను - బాక్సు నెం. 7555 కేర్ ఆంధ్రపత్రిక విజయవాడ—3

EDUCATIONAL

పేర్ల ఆయుర్వేద ఆలోపతి క్లాసులకు 92వ వ్యక్తిగత శిక్షణ తరగతులు 9.12.79 విజయవాడలోను, 14-12-79 వ్యాదాసులోను, రంగరాజన్ పేర్ల టూటోరియల్ కాలేజీ వ్యారు-2 — 625001 (ఎ. 1)

వ్యవసాయ మార్కెట్ కమిటీ

గుడివాడ

వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయము, గుడివాడకు స్టేషనరీ మరియు ప్రింటెడ్ ఫారములు సప్లయి చేయుటకు గాను సీలు వేసిన టెండర్లు ది. 3.12.79 వరకు స్వీకరించబడును. పూర్తి వివరములు మరియు కార్యాలయము పనిచేయువేళలో పొందవలయును.

సూరంపనేని లక్ష్మి రావు,
కార్యదర్శి

భూమి అమ్మకం

కరీంనగర్ జిల్లా పెద్దపల్లి తాలూకాలో గం కదంబాపురం గ్రామంలో పాడుబడిన ప్రాజెక్టు నీటి కుంటలలో పూడిక మట్టి 70 ఎకరాల మంచి పంట భూమి స్థిరకుదుపు నకు గలదు. వలయు వారు :
ఎం. రాంరెడ్డి ఎం.ఏ., ఎల్.ఎల్.బి. పూటూరు
జిల్లా: కరీంనగర్—505505
గారితో సంప్రదించగలరు.

కాంగ్రెస్ [ఐ] సి. ఎస్. డి. విలీనంపై 17న ప్రకటన

ఇందిరా కాంగ్రెసుకు మద్దతుకై బహుగుణ విజ్ఞప్తి

మొరాదాబాదు, నవంబరు 16 : కాంగ్రెస్ (ఐ) కు మద్దతు ఇవ్వడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని బలపరచవలసిందిగా శ్రీ హెచ్. ఎన్. బహుగుణ నిన్న రాత్రి ప్రజలకు ఒక బహిరంగ సభలో విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్ [ఐ] లో తాము చేరే విషయమై లోక్‌దళ్ ప్రకటన నవంబరు 17న ఢిల్లీ చేరిన తర్వాత చేస్తామని సి.ఎస్.డి. నాయకుడు శ్రీ హెచ్. ఎన్ బహుగుణ విలేకరులకు తెలియజేశారు.

మొరాదాబాద్‌లో రెండు రోజుల పర్యటనకుగాను ఆదివారం ఇక్కడికి చేరిన శ్రీ బహుగుణ పి. టి. ఐ. విలేకరితో మాట్లాడుతూ — కాంగ్రెసు (ఐ)లో విలీనం కాకపోయినా సి. ఎస్. డి. రాష్ట్ర శాఖలు దాదాపు అన్ని సమస్యలలో ఇందిరాకాంగ్రెసుకు అనుకూలంగా ఉన్నాయని అన్నారు.

శ్రీమతి గాంధి ఆదేశం కాంగ్రెసు (ఐ) లోకి అప్పుడప్పుడు సమ్మతి, మొదలైన కేసుల తప్ప అన్ని రాష్ట్రాల సి. ఎస్. డి. వాయకులతోను తాము సంప్రదించామని శ్రీ బహుగుణ చెప్పారు.

కేంద్రపార్టీ నాయకులు పర్యటనలో ఉన్నందున తాము మాట్లాడలేకపోయామని, ఆయన 17న ఢిల్లీ వస్తారని, అప్పుడాయనతో చర్చిస్తామని శ్రీ బహుగుణ విలేకరులకు తెలిపారు.

అనంతరం శ్రీ బహుగుణ లఖ్‌నవ్ జిల్లాలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ — శ్రీమతి గాంధి తమను ఏ పరిస్థితిలో కాంగ్రెసు(ఐ)లోకి ఆహ్వానించారో వివరించారు.

కాంగ్రెసు(ఐ)ని బలపరచి, అది దేశానికి గట్టి ప్రభుత్వాన్ని ఏర్పరచేందుకు తోడ్పడేలా ప్రజాస్వామ్యాన్ని కాపాడగలిగేలా చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

నగర కాంగ్రెసు (ఐ) అధ్యక్షులు శ్రీ దయానంద గుప్త ఆధ్వర్యంలో పత్రికా ప్రతినిధి వర్గంతో శ్రీ బహుగుణను కలిసి ఆయన్ను చేయకుండ కాంగ్రెసు (ఐ)లో తాము చేరుతున్న విషయం ప్రకటించాలని కోరారు.

శ్రీమతి గాంధితో ఈ ఉదయం తమ సమావేశానంతరం శ్రీ బహుగుణ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, త్వరలోనే సర్వగ్రాహ్యమైన పరిష్కారం కుదరగలదని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఉత్తర ప్రదేశ్ మంత్రివర్గంలోని సి. ఎస్. డి. మంత్రుల రాజీనామాలు ఇదివరకే శ్రీ బహుగుణకు సమర్పించబడ్డాయి. ఆయన ఏ నిర్ణయం తీసుకున్నా వారు దానికి బద్ధులై ఉంటారు. శ్రీమతి గాంధితో తాము జరుపుతున్న చర్చలకు సి. ఎస్. డి. రాష్ట్ర విభాగం బట్టి చర్చల కలదని శ్రీ బహుగుణ చెప్పారు.

శ్రీ బహుగుణతోపాటు శ్రీమతి గాంధి నివాసానికి వెళ్లిన కాంగ్రెసు[ఐ] ఎం. పి, శ్రీ కల్పనాథ్‌రాయ్ సి. ఎస్. డి. కాంగ్రెసు [ఐ] లో విలీనం చారిత్రిక అవసరమైన అని అన్నారు.

తాము శ్రీమతి గాంధి జాతీయ, రాజకీయ పరిస్థితిని గూర్చి చర్చించి ఎన్నికల సంగ్రామానికి సంబంధించిన వివిధ విషయాలను చర్చించామని శ్రీ బహుగుణ తెలిపారు.

మొన్న రాత్రి జమామసీదు ఇమామ్‌తో సంతానాలు జరిపామని కూడా ఆయన చెప్పారు.

ఇమామ్ మీతో చేరుతారా? అని ప్రశ్నించగా, ఆయన నాకు చిరకాల మిత్రుడు. అయనలో నాకు ఎన్నిసార్లు వ్యక్తిగత సంబంధాల ఉన్నాయి అని శ్రీ బహుగుణ సమాధానం చెప్పారు. అయితే, ఇమామ్‌కు నా మాదిరిగా రాజకీయమైన ఆసక్తి లేదు అని కూడ ఆయన చెప్పారు.

శ్రీ బహుగుణ సాయంత్రం 9—15 గంటలకు శ్రీమతి గాంధి నివాసానికి వెళ్లారు. కాంగ్రెసు [ఐ] ఎం. పి. శ్రీ కల్పనాథ్‌రాయ్, సి. ఎస్. డి. ప్రధాన కార్యదర్శి శ్రీ జి. సి, భట్టాచార్జీ ఆయన వెంట వెళ్లారు.

శ్రీమతి గాంధి, శ్రీ బహుగుణ సమావేశాలు జరుపుతున్నప్పుడు వారు వరండాలో కూర్చున్నారు.

తాము వచ్చిన విలేకరులకు చెప్పిన విషయాలు, శ్రీమతి గాంధి ఆమోదంతోనే చెప్పామని శ్రీ బహుగుణ తెలిపారు.

"ఇంకేం జరుగుతుంది!" రామ్ వ్యాఖ్య

న్యూఢిల్లీ, నవంబరు 16: సి. ఎస్. డి. నాయకుడు శ్రీబహుగుణరెండోసారి—ఇందిరా కాంగ్రెస్‌లో చేరడం లేదా అసలు మాట్లాడకపోవడం—మూత్రపు మిగిలి ఉన్నాయని తమకు బాగా తెలుసునని జనతాపార్టీ నాయకుడు శ్రీ జగ్‌జీవన్‌రాం పేర్కొన్నారు.

ఆయన మొదటిసారి ఎందుకున్నారు. దాని ఫలితంగా దేశంలోని రాజకీయ పక్షాలలో ఒకటి తగ్గిపోయింది అని ఆయన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ వ్యాఖ్యానించారు.

సి.ఎస్.డి. ఇంతవరకు ఇందిరాకాంగ్రెస్‌లో విలీనం కాలేదు గదా అని అనగా "ఇంకేం జరుగుతుంది?" అని ఆయన ఎదురు ప్రశ్న వేశారు.

"ఇంకేం జరుగుతుంది!" రామ్ వ్యాఖ్య

న్యూఢిల్లీ, నవంబరు16: సి. ఎస్.డి. నాయకుడు శ్రీబహుగుణరెండోసారి—ఇందిరా కాంగ్రెస్‌లో చేరడం లేదా అసలు మాట్లాడకపోవడం—మూత్రపు మిగిలి ఉన్నాయని తమకు బాగా తెలుసునని జనతాపార్టీ నాయకుడు శ్రీ జగ్‌జీవన్‌రాం పేర్కొన్నారు.

ఆయన మొదటిసారి ఎందుకున్నారు. దాని ఫలితంగా దేశంలోని రాజకీయ పక్షాలలో ఒకటి తగ్గిపోయింది అని ఆయన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ వ్యాఖ్యానించారు.

సి.ఎస్.డి. ఇంతవరకు ఇందిరాకాంగ్రెస్‌లో విలీనం కాలేదు గదా అని అనగా "ఇంకేం జరుగుతుంది?" అని ఆయన ఎదురు ప్రశ్న వేశారు.

శ్రీ చరణ్‌సింగ్ స్పష్టీకరణ

గాంధేయ మిషనలద్వారానే పేదరికానికి పరిష్కారం

పాలమాబాద్, నవంబరు 16 : దేశంలో [illegible] యరంగము, చిన్న పరిశ్రమలు అభివృద్ధి చెందడానికి, పేదరికం, నిరుద్యోగం, [illegible] ఫిజికల్ అర్థిక పరిస్థితులు తగినంత మేరకు గాంధేయ విధానాలు అనుసరించడం అత్యవసరమని ప్రధాని శ్రీ చరణ్‌సింగ్ గుర్తించారు. తమ ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని ముగిస్తూ నిన్నరాత్రి ఒక పెద్ద బహిరంగ సభలో ఉదాటించారు. గాంధేయ విధానాలు [illegible] వేగాన్ని పెంచుకుంటే పరిస్థితి [illegible] యని, 5) సంవత్సరాల తర్వాత కూడ పరిస్థితి [illegible] యని శ్రీ చరణ్‌సింగ్ అన్నారు.

ఒక్కరోజు పర్యటనలో శ్రీ చరణ్‌సింగ్ [illegible] 5 సమావేశాలలో [illegible] వారు. ఈ అన్ని [illegible] లోను, [illegible] వరకు వర్షపు [illegible] వారిలో కూడ అయనకు [illegible] పెద్ద వ్యతిరేక ప్రదర్శనలు జరిగాయి వారు.

[illegible] కూడ అట్టి [illegible] ఈ మాదిరి పరిస్థితులకు కాంగ్రెసు(ఐ) జనతా ప్రభుత్వాలు బాధ్యులని శ్రీ చరణ్‌సింగ్ ఆరోపించారు.

పరికొత్త ఫెడరల్ వ్యవస్థ: చరణ్ సూచన

న్యూఢిల్లీ, నవంబరు 16: కుంటి వ్యవస్థకు [illegible] పరికొత్త ఫెడరల్ వ్యవస్థ [illegible] శ్రీ చరణ్‌సింగ్ సూచించారు.

శ్రీమతి గాంధి నివాసం నుంచి శ్రీ బహుగుణ కాంగ్రెసు [ఐ] నాయకుడు, [illegible] శ్రీ కల్పనాథ్‌రాయ్ తదితరులతో మంతనాలు జరిపారు.

ఉత్తర ప్రదేశ్‌లో శ్రీమతి గాంధి, ఇమామ్ [illegible] పేద, ఆర్థికపరిస్థితి కుంటుపడ్డం అధికం చేస్తున్నదని తాము భావిస్తున్నామని శ్రీ చరణ్‌సింగ్ ఆరోపించారు.

'వాల్కట్టా' అనే పత్రికతో [illegible] పడుతున్న ఆ పత్రికలో శ్రీ చరణ్‌సింగ్ జాతీయస్థాయిలో కాకుండ ప్రధానంగా ఆర్థిక వ్యవస్థ వల్ల కూడ ఈ సమస్య పరిష్కారమవుతుందని ఆయన అన్నారు.

ఫెడరల్ వ్యవస్థను గురించి ప్రస్తావిస్తూ, శ్రీ చరణ్‌సింగ్ పరిపాలనలో జాగస్వామ్యత మరియు భవన ప్రజలలో కల్గితేనే వ్యక్తి, బలము పరిరక్షింపబడగలవని అంటూ, పరికొత్త ఫెడరల్ వ్యవస్థను గురించి అలోచించవలసి వస్తుందని ఆయన అభిప్రాయపడినట్లు కనిపిస్తోంది అన్నారు.

భాష విషయం ప్రస్తావిస్తూ అమోదయోగ్యమైన సామాన్య భాషను రూపొందించాలని శ్రీ చరణ్‌సింగ్ ఆకాంక్షించారు.

దళిత వర్గాల ధారణ: అరెస్టు

న్యూఢిల్లీ, నవంబరు 16 . వెనుకబడిన తరగతులు, షెడ్యూల్డ్ కులాలు, తెగలు, అల్పసంఖ్యాక వర్గాల అఖిలభారత సమాన్య జాతీయ కార్యనిర్వాహక సభ్యులకు చెందిన సుమారు రెండు వందల ఇరవయి అయిదు గుర పభ్యులు నిరసనోత్తర్వులను భిక్షకు రించి ప్రధాని శ్రీ చరణ్‌సింగ్ నివాసానికి సమీపంగా నిరసనధారణ జరిపినందుకు అరెస్టు చేయబడ్డారు.

బొంబాయిలో క్లిష్టమవుతున్న చక్కెర సరఫరా పరిస్థితి

బొంబాయి, నవంబరు 16: వినియోగదారులకు సరఫరా చేయడానికి తమ తమ కోటాలు తీసుకు వెళ్లే చక్కెర డీలర్ల పర్మిట్లు ఇక్కడి చక్కెర టోకు వ్యాపార మార్కెట్టులో పెద్ద పెద్ద క్యూలలో నిరీక్షిస్తున్నట్టు అందిన సమాచారం గా చక్కెర పరిస్థితి రోజు రోజుకు మరింత క్లిష్టమవుతున్నది.

ధరల పరిస్థితి ఇంతా ఎటువంటి వార్తలు రావడానికి కొన్ని దురాశా పర్డ సరుకు లేదు. అనే బోర్డులు తగిలించబడ్డాయి.

విలువం దగ్గరనుంచి గత కొన్నిరోజులలో మార్కెట్టులు రోజుకు సాలు డైదు వేల బస్తాల చక్కెర వర్తకులే సందడుతుండగా మార్కెట్టులో రోజుకు 10 వేల బస్తాలు విడుదల చేయవలసి వస్తుందని బొంబాయి చక్కెర వర్తకుల సంఘం అధ్యక్షులు శ్రీ టి. గుర్జాలి తెలియచేశారు. అందువలన డిలర్లకు ఒక్కొక్కరికి రోజుకు రెండు బస్తాల వంతున పర్మిట్లు సరఫరా చేయాల్సి దిగా వర్తకుల సంఘం తన సభ్యులకు సూచించింది.

అనుమానాస్పద పరిస్థితులలో వ్యక్తి మృతి

ఏలూరు,నవంబరు 16 :ఇక్కడకుమూరు 9 మైళ్ల దూరంలో ఉన్న తోమ్మిలూరు గ్రామంవద్ద అనుమానాస్పద పరిస్థితులో, కడియపు ఏలూరుకు చెందిన శ్రీ తాటపాకల వీరంకేశ్వరమ్మలా [35] అయ్యవ్వని నిన్న బుధవారం 9 గం.లకు స్థానిక అడవిలోపల పడివున్నట్టు తెలియవచ్చింది.

తీరిచూస్తే ఆమె తలపైన ఎవరో [illegible] తర్వాత ఆమెను చంపివేసి ఉండవచ్చని అనుమానం కలుగుతోంది.

ధరల పరిస్థితి ఇంతా ఎటువంటి వార్తలు రావడానికి కొన్ని దురాశా పర్డ సరుకు లేదు. అనే బోర్డులు తగిలించబడ్డాయి.

విలువం దగ్గరనుంచి గత కొన్నిరోజులలో మార్కెట్టులు రోజుకు సాలు డైదు వేల బస్తాల చక్కెర వర్తకులే సందడుతుండగా మార్కెట్టులో రోజుకు 10 వేల బస్తాలు విడుదల చేయవలసి వస్తుందని బొంబాయి చక్కెర వర్తకుల సంఘం అధ్యక్షులు శ్రీ టి. గుర్జాలి తెలియచేశారు. అందువలన డిలర్లకు ఒక్కొక్కరికి రోజుకు రెండు బస్తాల వంతున పర్మిట్లు సరఫరా చేయాల్సి దిగా వర్తకుల సంఘం తన సభ్యులకు సూచించింది.

పార్టీ మారిన మాచూయాకు కోయామంత్రివర్గంలో స్థానం

త్రివేంద్రం, నవంబరు 16 కేరళ కాంగ్రెసు(మణిగ్రూపు)కు చెందిన ఎం ఎల్ ఏ. శ్రీ కె ఏ మాచూయా నేడు ఎర్నాకులం జిల్లా కలెక్టరుగా పనిచేస్తున్నారు. ఆయన నిన్న సోమవారం కోయా మంత్రివర్గానికి రాజీనామా సమర్పించారు. ఆయన స్థానంలో కాంగ్రెస్(ఐ) నాయకుడు శ్రీ పి. కె. కున్హాలీకుట్టి మంత్రివర్గంలో చేరుతారని తెలిసింది.

రు. 2.5 కోట్లతో రాష్ట్రంలో విమానాశ్రయాల అభివృద్ధి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, నవంబరు 16 : గన్నవరం విశాఖ, హైదరాబాదు, తిరుపతి విమానాశ్రయాలను దాదాపు రెండువందల కోట్ల రూపాయలతో రూ. నిధుల అభివృద్ధి కార్యక్రమాలు కేంద్ర టూరిజం, సాంస్కృతికమంత్రిత్వశాఖ మంత్రి శ్రీ పి. అంకిరెడ్డి ప్రకటించారు.

నుమూరు ఒక కోటి రూపాయలు విశాఖకు, కోటిరూపాయలు హైదరాబాద్‌కు, 25లక్షల గన్నవరంకు మంజూరు అయినట్లు ఆయన వివరించారు.

విలేకరులతో మాట్లాడుతూ, రాష్ట్రంలో పేదరిక నిర్మూలన విషయమై రాష్ట్ర ప్రభుత్వం కొన్నాళ్లు చేపట్టినట్లు తర్వాత అధికారి పక్షం చూపారు.

దేశం మొత్తాన్ని ప్రాంతంలో మినహాయిస్తే [illegible] పరిస్థితులు మరియు కేంద్రం ఇచ్చే నిధులు మరియు రాష్ట్రం నుంచి సమకూర్చుకునేదేనని, వివిధ రాష్ట్రాలు నుంచి [illegible] మాత్రం ఉన్నాయని ఆయన చెప్పారు.

[illegible] రాయలసీమ, రాయలసీమ [illegible] రాష్ట్రాల్లో, పేదరిక నిర్మూలన అనుసరించడం ఒకటే కాదని ఆయన స్పష్టం చేశారు.

రాష్ట్రంలో 14వంతు ప్రజలు పేదరికంలో మగ్గుతున్నారని, మొదట వారు, ఆ తరువాత [illegible] ప్రజలు, విశాఖ విమానాశ్రయం, వాటిపై వచ్చే ఆదాయం ఎంత వరకు గిట్టుబాటు అవుతుంది అనే అంశాలు చూడవలసి ఉన్నదని వివరించారు, ఒక వేళ కేంద్రం నిర్ణయం తీసుకున్నప్పటికీ అమలులోనికి వచ్చేటప్పటికి రెండేళ్లు పడుతుందని ఆయన అన్నారు.

విజయవాడ—గుంటూరు మధ్య విమానాశ్రయం ఏర్పాటును గూర్చి ప్రస్తావించగా, గన్నవరం విమానాశ్రయాన్ని అభివృద్ధి పరచడమే శ్రేయస్కరమని లోగడ సాంకేతిక నిపుణుల బృందం సిఫార్సు చేసిఉన్నదని ఆయన అన్నారు.

బందరు రాడార్ కేంద్రం 1981 ప్రారంభానికి పనిచేయడం ప్రారంభిస్తుందని,రాడార్ పెట్టుటికల ఉన్నప్పటికీ అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడానికి రాష్ట్రం సంసిద్ధంగా ఉందనీగను వ్యవస్థను రూపొందించుకోవలసి ఉంటుందని ఆయన చెప్పారు.

బందరు రాడార్‌లో లోపం ఉండటాన్ని అంగీకరిస్తూ, అది 15 ఏళ్ల పాతదై పోయిందని, కాని అధికారులు లోపాలు సరిదిద్దే చేయకున్నారని ఆయన చెప్పారు.

సందర్భం రాడార్ పని చేసేలా [illegible] రైలు టికెట్ రూపాయి పెంచడం, అదనపు అప్పులు [illegible] అని ఆయన వెల్లడించారు.

కాకినాడ పోర్టు [illegible] ప్రారంభిస్తుందని ఆయన చెప్పారు.

[illegible] ప్రజలు, విమానాశ్రయం, వాటిపై వచ్చే ఆదాయం ఎంత వరకు గిట్టుబాటు అవుతుంది అనే అంశాలు చూడవలసి ఉన్నదని వివరించారు, ఒక వేళ కేంద్రం నిర్ణయం తీసుకున్నప్పటికీ అమలులోనికి వచ్చేటప్పటికి రెండేళ్లు పడుతుందని ఆయన అన్నారు.

విజయవాడ—గుంటూరు మధ్య విమానాశ్రయం ఏర్పాటును గూర్చి ప్రస్తావించగా, గన్నవరం

గాంధీ - నెహ్రూ పంథాలో దేశాన్ని నడిపేందుకే కాంగ్రెస్(ఐ)తో పొత్తు: బహుగుణ

మొరాదాబాద్, నవంబరు 16 : గాంధీ–నెహ్రూ పంథాలో దేశాన్ని సమైక్యంగా నడిపే ఉద్దేశ్యంతో తమ నాయకత్వంలోని సి. ఎస్. డి. కాంగ్రెసు [ఐ]లో చేరులు విలీనమైనవని. మాజీ కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ హెచ్. ఎన్. బహుగుణ చెప్పారు.

మాజీ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ తమ మైత్రి హస్తాన్ని ఇదివరలో విడనాడి మళ్లీ నవంబరు 14న స్వీకరించారని శ్రీ బహుగుణ నిన్న సాయంత్రం ఇక్కడ ఒక బహిరంగసభలో అన్నారు.

తమ పార్టీ రూపొందించిన 31 అంశాల కార్యక్రమాన్ని తన కార్యాచరణ పథకం పొందునపరచడానికి కాంగ్రెసు [ఐ] ఆంగీకరించిందన్నీ, అత్యవసర పరిస్థితి కాలంలో అనుసరించిన లోపభూయిష్టమైన విధానాలను దానిలో చేర్చనని ఆయన వివరించారు.

అత్యవసర పరిస్థితి కాలంలో జరిగిన పొరపాట్లను - శ్రీమతి గాంధి బాహాటంగా ఒప్పుకున్నారనీ, అవి గత చరిత్రతో కలిసి పోయాయనీ శ్రీ బహుగుణ అన్నారు.

శ్రీ బహుగుణ ఇక్కడకు రాగానే ఆయనను కప్పులేని కారులో వూరేగించారు. ఆ కారుకు ముందు భాగాన శ్రీమతి గాంధి చిత్రపటాన్ని ఒక చేనుగు మీద ఉంచి తీసుకువెళ్లారు.

శ్రీ బహుగుణను ఆయన మద్దతుదారులు రూపాయలతో తూచారు.

కాంగ్రెస్ (ఐ) తో జాతీయ మహాసభ ఎన్నికల పొత్తు

జమ్మూ, నవంబరు 16 : రాష్ట్ర లోక్ సభ ఎన్నికలలో తమ జాతీయ మహాసభ పార్టీ ఇందిరా కాంగ్రెసుతో కలిసి పోటీ చేస్తుందని జమ్మూ, కాశ్మీర్ ముఖ్యమంత్రి షేక్ మహమ్మద్ అబ్దుల్లా తెలియజేశారు.

ఇక్కడకు 100 కిలో మీటర్ల దూరంలోని సరోల్‌లో జరిగిన సభలో శ్రీ అబ్దుల్లా ప్రసంగిస్తూ ఉభయ పార్టీల మధ్య సిద్ధాంత పరమయిన స్వారూప్యమే ఈ ఎన్నికల పొత్తుకు కారణమన్నారు.

మవుంట్ సినాయ్ తిరిగి ఈజిప్టు వశం

సినాయ్, నవంబరు 16 : ఇజ్రెల్ తన అధీనంలో ఉన్న మవుంట్ సినాయ్ ప్రాంతాన్ని నిన్న ఈజిప్టుకు తిరిగి అప్పగించింది. ఈ మవుంట్ సినాయ్ వద్దనే మోజెస్‌కు 10 కమాండ్‌మెంట్స్ లభించాయి. ఇది క్రైస్తవుల పుణ్యక్షేత్రం.

విజయనగరంలో టెలిగ్రాఫ్ కార్యాలయ సిబ్బంది ప్రదర్శన

విజయనగరం, నవంబరు 16 : విజయనగరంలోని టెలిగ్రాఫ్ కార్యాలయ సిబ్బంది తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రదర్శన జరిపారు.

వీరి సమస్యలు త్వరలో పరిష్కరించక పోతే ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు.

కొమ్మమూరు కాలువలో గుర్తుతెలియని శవం

తేనాలి, నవంబరు 16 : ఇక్కడకు 12 కి. మీ. దూరంలో ఉన్న నందిరాయపూరు వద్ద కొమ్మమూరు కాలువలో మూడు రోజుల క్రిందట ఒక మృతదేహం కనుగొనబడింది.

ఈ వ్యక్తిని హత్య చేయబడినట్లు పోస్టుమార్టం ద్వారా తెలుస్తోంది.

మృతదేహాన్ని ఎవరూ గుర్తించలేదు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు. [స్వ.వి.]

మిత్రపక్షాలమధ్య సర్దుబాటు: మార్క్సిస్టుల కొత్త సూచనలు

విజయవాడ, నవంబరు 16 : ఖమ్మం, తెనాలి నియోజకవర్గాల్లో ఖచ్చితమైన తమ అభ్యంతరాలను కాంగ్రెసు, లోక్‌దళ్‌లు ఉపసంహరించుకోవాలని, సీ పీ ఐ ఖమ్మం నియోజకవర్గాన్ని వదులుకుని, మార్క్సిస్టు పోటీ చేసే పక్షాన పార్టీని బలపరచి గెలిపించే, పెందుర్తి నియోజకవర్గంలో పరిమించుకుని సీ పీ ఐ అభ్యర్థిని బలపరచగలనని మార్క్సిస్టుపార్టీ నేతలు ప్రకటించింది.

చర్చలలో ఏర్పడిన ప్రతిష్టంభన నివారణ కు అత్యవసర మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా జరగవలసిన ప్రచారానికి హాని కరంగా పరిణమించిందని మార్క్సిస్టు పార్టీ భావిస్తోంది.

పార్టీ కార్యదర్శి శ్రీ మోటూరి హనుమంతరావు ఒక ప్రకటన చేస్తూ మార్క్సిస్టు పార్టీకి సంబంధించినంత వరకు ఖమ్మంలో కాంగ్రెస్, తెలుగు లోక్‌దళ్‌లు పేచీలు పెడుతున్నాయి అని, సీ పీ ఐ కి, సీ పీ, ఎం కి మధ్య వివాదం ఉన్నదల్లా ఖమ్మం, పెందుర్తి [అసెంబ్లీ] స్థానాలు మాత్రమేనని వివరించారు. ఉభయ కమ్యూనిస్టు పార్టీలు మధ్య గల్గిన ఒప్పందం కమ్యూనిస్టేతర పక్షాలకు ప్రజాస్వామ్య శక్తుల పురోగమనానికి దోహదం చేసుందన్ని మార్క్సిస్టు పార్టీ ఆశించింది

ఖమ్మం, పెందుర్తి స్థానాలు సంబంధించి పైన చెప్పబడిన సూచన ద్వారా ఉభయ కమ్యూనిస్టు పక్షాల మధ్య నెలకొన్న వివాదం పరిష్కారం కాగలదని మార్క్సిస్టు పార్టీ భావించింది

ఖమ్మం, తెనాలి స్థానాలో గల అభ్యంతరాలను వదులుకోవాలని కాంగ్రెసు, లోక్‌దళ్‌లను మార్క్సిస్టు పార్టీ కోరింది

పార్టీ కార్యదర్శి శ్రీ మోటూరి హనుమంతరావు ఒక ప్రకటన చేస్తూ మార్క్సిస్టు పార్టీ కాంగ్రెస్, తెలుగు లోక్‌దళ్‌లు పేచీలు పెడుతున్నాయి అని, సీ పీ ఐ కి, సీ పీ, ఎం కి మధ్య వివాదం ఉన్నదల్లా ఖమ్మం, పెందుర్తి [అసెంబ్లీ] స్థానాలు మాత్రమేనని వివరించారు. ఉభయ కమ్యూనిస్టు పార్టీలు మధ్య గల్గిన ఒప్పందం కమ్యూనిస్టేతర పక్షాలకు ప్రజాస్వామ్య శక్తుల పురోగమనానికి దోహదం చేసుందన్ని మార్క్సిస్టు పార్టీ ఆశించింది

ఖమ్మం, తెనాలి స్థానాలు సంబంధించి పైన చెప్పబడిన సూచన ద్వారా ఉభయ కమ్యూనిస్టు పక్షాల మధ్య నెలకొన్న వివాదం పరిష్కారం కాగలదని మార్క్సిస్టు పార్టీ భావించింది

ఖమ్మం, తెనాలి స్థానాలో గల అభ్యంతరాలను వదులుకోవాలని కాంగ్రెసు, లోక్‌దళ్‌లను మార్క్సిస్టు పార్టీ కోరింది

లోకసభ ఎన్నికలకు

జనతా, లోక్‌దళ్, కాంగ్రెస్ ఇందిరా కాంగ్రెసుల అభ్యర్థుల ఖరారుపై తీవ్ర ప్రయత్నాలు

న్యూఢిల్లీ, నవంబరు 16 : జనతా పార్టీ మొదటిదశలో జరుగనున్న లోక్‌సభ (7 వ లోక్‌సభ) ఎన్నికలలో పోటీ చేస్తున్న ప్రధాన రాజకీయ పక్షాలు తమ అభ్యర్థుల జాబితాలను త్వరలో విడుదల చేయటం ప్రారంభించాయి. తమ తమ పార్టీల ఎన్నికల ప్రచారాలకు తుది మెరుగులు పెట్టడం ప్రారంభించాయి.

లోక్‌సభలో 544 సభ్యత్వ స్థానాలు వున్నాయి.

ఆరవ లోక్‌సభలో అత్యధిక బలం గలిగి, రెండు సంవత్సరాలపాటు (మొన్న మే నెలకు పిల్లడే పర్యంతం) అత్యధిక ప్రజాముఖ్యత వహించి ఉన్న జనతా పార్టీ, ఇందిరా కాంగ్రెసు, లోక్‌దళ్, కాంగ్రెస్, అన్నా పార్టీలనుంచి విడిపోయి ఏర్పడిన పార్టీలు, ఇతర పార్టీలు, స్వతంత్రులు మధ్య కాలంలో సృష్టించబడిన పరిస్థితులు, వారి మధ్య జరిగిన ఒప్పందాలు, వారి ప్రయోజనాలనే అనుసరిస్తున్నాయని అయన అన్నారు.

అతి ముఖ్యమైన ప్రతిపక్షం అయిన జనతా పార్టీ, ఇందిరా కాంగ్రెసు, లోక్‌దళ్, కాంగ్రెస్ అన్నా పార్టీలనుంచి విడిపోయి ఏర్పడిన పార్టీలు, ఇతర పార్టీలు, స్వతంత్రులు మధ్య కాలంలో సృష్టించబడిన పరిస్థితులు, వారి మధ్య జరిగిన ఒప్పందాలు, వారి ప్రయోజనాలనే అనుసరిస్తున్నాయని అయన అన్నారు.

ఎన్నికలలో ఆయా ప్రాంతాలలో, ఆయా భాగస్వామిపక్షాలుగా పుట్టి తమిళనాడులోని డీ. ఎం. కే. వంటి పార్టీలకు విడ్డిలించిన స్థానాలు తప్పించి మిగిలిన రాష్ట్రపు స్థానాలకూ తాము పోటీ చేయగలనని, సం. కాం. ప్రకటించింది. జనతాపార్టీ సొంతంగా 400 మంది సంయుక్త అభ్యర్థులను నిలబెట్టనున్నది. లోక్‌దళ్—కాంగ్రెస్ కూటమి, ఇతర ఏయే స్థానాలకు తమలో ఏపార్టీవారిని ఏ దెబ్బాలో చర్చిస్తున్నది. లోక్‌దళ్ 400 మంది అభ్యర్థులను నిలబెట్టగలదని అంచనా వేస్తున్నది.

కాంగ్రెసు 200 మందికి తక్కువ కాకుండ అభ్యర్థులను పోటీకి నిల్పాలని అభిప్రాయపడ్డట్లు తెలుస్తున్నది.

ఎన్నికల కొరకు మార్క్సిస్టు పార్టీ రాష్ట్రాలలోని ప్రజాసంఘాలతో ప్రత్యేక అవగాహనలు కుదుర్చుకుంటే అన్ని స్థానాలకూ పోటీచేస్తున్నది. కేరళ రాష్ట్రాలలో, మార్క్సిస్టు పార్టీ, సీ. పీ. ఐ, లీగ్ రెండూ, లోక్‌దళ్—కాంగ్రెసు కూటమితో, సర్దుబాట్లు చేసుకొంటున్నది.

ఎలక్షన్ కమిషన్ వాయిదాపరిచిన తరువాత లగడపాటి, సంజీవరెడ్డి, ఎన్నికల ఖర్చు పరిమితి, ఎన్నికల పరిశీలకులు, ఎన్నికల ప్రచార పర్యటనలు ఎలా రాష్ట్రపతి పాలనలో ఉన్నదో అలా

గంటల పంచాంగం

శ్రీవిద్యార్థినామ సం. కార్తీక మాసం (వరి పని. 1979సం॥ నవంబరు 17 శనివారం తిథి. బ (బహుళము) రా 10.25, నక్ష. రా 9.27 వర్జ్యం రా 3.23 దుర్ముహూర్తం 5.03 వరకు.

1979వ సం॥ నవంబర్ 18 ఆదివారం ఆది వ. చతుర్థి రా 11.16 స్వాతి రా. 10.52, తదనంతరం 4.40 వరకు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
1938 - 1972

ఆంధ్రపత్రిక

ఒకరోజుయది యొదరించిన
నరవర యప్రతీయమౌతన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరమధర్మమధములెక్కిన్ (వసిష్ఠరామము)

శ్రీ విద్యార్థినామ సం. కార్తీక బ (త్రయోదశి) శనివారం

కేరళ రాజకీయాలు

కేరళ ముఖ్యమంత్రి శ్రీ మహమ్మద్ కోయా ప్రభుత్వం పడిపోయేటట్లు ఉండగా ఆయన తమ మంత్రివర్గాన్ని విస్తరించి తమ మెజారిటీని నిలుపుకున్నారు. శ్రీ కోయా వైపు ఇప్పుడు డెబ్బై మంది ఉన్నారు. ఆయన ప్రతిపక్షంవారు 69 మంది ఉన్నారు శ్రీ మణి తమ మద్దతును ఉపసంహరించుకోవడంతో ముఖ్యమంత్రి పడిపోయారని అనిపించింది. అయితే ప్రొఫెసర్ మాత్యూ పార్టీ మారి శ్రీ జోసఫ్ వర్గంలో చేరారు. ఇప్పుడు శ్రీ మణి వర్గంలో బలం పదునాలుగు. శ్రీ జోసఫ్ వర్గం ఆరు. కేంద్రంలో రాజకీయాలు అయోమయంగా ఉన్నాయని అనిపించేవారికి కేరళ రాజకీయాలు మరింత అయోమయంగా ఉండి తీరుతాయి. ఇక్కడ రెండు ముస్లింలీగులు, అయిదు కాంగ్రెసు పార్టీలు, రెండు కమ్యూనిస్టు పార్టీలు, జనతా, ఇంకా కొన్ని చిల్లర పార్టీలు ఉన్నాయి. అన్నిటికన్నా ఎక్కువ మరికొంత స్పష్టత కావచ్చు.

మొదటి గల రాజకీయ వర్గాల బలం సుమారు ఇరవయి రెండు ఉన్నట్లు తెలుస్తుంది ఓటుల బలం ఎలాగ ఉన్నప్పటికి సీటుల బలంలో మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టి బలం కమ్యూనిస్టు పార్టి కన్నా తక్కువగానే ఉంది రెండు కాంగ్రెసులు ఉన్నా, రెండు కమ్యూనిస్టులు ఒక ముస్లింలీగు, ఆర్ ఎస్ పి. ప్రతిపక్షంలో ఉన్నాయి ఒక ముస్లింలీగు, మూడు కాంగ్రెసులు, జనతా ఎస్ డి పి, ఎ ఎస్ పి, సి ఎఫ్ డి. పార్టీలు ప్రభుత్వం వైపు ఉన్నాయి. శ్రీ కోయా పార్టీలో పదకొండు మంది మాత్రమే ఉన్నారు. మొత్తం బలం పదితాలం కూడా లేకపోవటం గమనించాలి శ్రీ మణి వర్గం ఒక బిల్లు విషయంలో మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ పక్షం వహిస్తోంది. శ్రీ మాత్యూకి ఇష్టంలేదు ఆయనే కాక మరికొందరికి కూడా ఇష్టం లేదని చెప్పబడుతోంది. అంటే, అనతి కాలంలో మరికొందరు శ్రీ మణి వర్గాన్ని వదులుకోవచ్చునని ఊహించక తప్పదు. పార్టి ఫిరాయింపులు ప్రభుత్వం వైపుకి జరిగితే వీటికి వ్యతిరేకంగా కొన్ని జరిగినా ఆశ్చర్యం లేదు. ఈ సందర్భంలో జనతా పార్టీ మద్దతు శ్రీ కోయాకే ఉండటం కూడా గమనార్హం. సి ఎస్ పి. లేక ప్రజాతంత్ర కాంగ్రెసు సభ్యుడు ఒకరు కూడా ప్రభుత్వాన్నే బలపరుస్తున్నారు కేరళలో చదువుకున్నవారి శాతం చాలా అధికం ఇక్కడవారి రాజకీయ చైతన్యం కూడా అధికం అని వేరే చెప్పనవసరం లేదు. అయినప్పటికి కేరళలో చిలిక పార్టీలు పార్టీ మార్పిడాలు చాలా ఎక్కువగా ఉంటున్నాయి. శ్రీ మహమ్మద్ కోయా ప్రస్తుతానికి తమ పదవిని నిలుపుకోగలుగుతున్నారు. ఆయన ఎంతకాలం ఈ కార్యాన్ని సాధించగలరో చెప్పటం కష్టం. కొంత కాలంకింద కేరళలో జనతా సభ ఎన్నికలు తప్పవని అనిపించింది. అప్పుడు ఎన్నికలు వాయిదా పడేట్లు కన్పిస్తోంది కేంద్రంలో వచ్చే మార్పులనుబట్టి ఇక్కడ కొన్ని మార్పులు తప్పవని అనుకోగటానికి అవకాశం ఉంది. పార్లమెంటు ఎన్నికల తరువాత పరిస్థితుల స్వరూపం మరికొంత స్పష్టం కావచ్చు.

హైదరాబాద్ స్టేట్‌బ్యాంకి టి నగర్ శాఖలో

కల్పితచెక్కులద్వారా రు. 10 లక్షలు దగా

మద్రాసు, నవంబరు 16 : దొంగసంతకాలు చేయబడిన కల్పిత చెక్కులను ఈ రోజు నుంచి ఇక్కడి స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ బ్రాంచిలోనికి (బ్రాంచి) 10 లక్షల మేరకు దగాచేయబడినట్లు తెలుస్తున్నది.

ఈ సందర్భంలో, పోలీసులు నల్గురు వ్యక్తులను అరెస్టుచేసి విచారణకుపంపారు. అరెస్టు చేయబడిన వారిలో, ఆజలు బన్నా (26) ఒకరు. ఈ వ్యక్తి, 21 చెక్కులను పోస్టుద్వారా పంపించడం జరిగింది. ఇక్కడి బ్యాంక్ ఆఫ్ పటియాలా బ్రాంచి (బ్రాంచి పేరుమీద ఎస్. ఎస్. పైన్ ఫిల్ (34) కూడ, అరెస్టు అయిన వారిలో వున్నారు. ఈ రెండు వ్యక్తికి చెక్కులు దొంగతనం కల్పించబడి అనేకమంది రూపాయలు దగా చెయబడిన మంగళ కేసులో కూడ సంబంధం వున్నట్లు, తెలియచేయబడింది.

ఇక్కడి బ్యాంకి బ్రాంచి మౌంట్ రోడ్ (బ్రాంచి) దుకాణాలు నడిపే వ్యక్తి చేయబడినట్లు కల్పిత చెక్కులు పంపి, హైదరాబాద్, అధికారుల సమక్షం కల్పించబడేట్లు వ్యవహరించి జరిగిన సంఘటన సంబంధించి ప్రకటనలో పోలీసులు తెలియ చేశారు.

మద్రాసు సెంట్రల్ కంట్రోల్, తమ ఇండియా కుంగుర్లు మిగతా ఏ పేరుకు పేర్లు రిజిస్టరు చేయబడిన 7 బ్యాంకులను దర్యాప్తుల పరిధిలోనికి తీసుకొనడం జరిగినట్లు కూడ ఆ ప్రకటనలో పోలీసువారు తెలియచేశారు, రు. 5,10,000 మేరకు, ఇక్కడ పిలువ బిల్లులోనూ, రు. 160 పేరు మీద నకిలీ తాకట్టు పెట్టి ఇచ్చిన పగలూ, ప్రోనోటుతో పాటు తదితర సర్టిఫికేట్ స్వాధీనం స్వీకరించబడినట్లు తెలియచేశారు.

తదుపరి విచారణలు దర్యాప్తు జరుగుతున్నది.

బిల్లా, రంగాలకు ఉరిశిక్ష ఖాయం

[ఏ పేజి తరువాయి]

పంచబడునని, అందువలన ఆమె తరంపై ఎక్కువగా గురువులా, గాయాలా పుండేందుకు అవకాశంలేదని తీర్పులో వ్యాఖ్యానించారు. 78 ఆస్తులు 29 వ లేదిన తీర్పు చొప్పి వ్యక్తిపేరిట కుంగోనబడినట్లుగాను, రెండు రోజుల క్రితం దుర్వినియోగం తెలియ చేయబడింది.

అక్టోబరు 8, 9 గంటలు ప్రాంతంలో గీతా, సంజయ్ పిల్లు జరిగినదని, ఈ పిల్లలో ఒక పత్రిక, గ్రామం ఉదయ పి. పుడ్డాయని, వారిని లువత పిలువ చేయబడ్డారుండి పోలీసులు స్వాధీనం చేసుకున్నారని ప్రత్యేక జడ్జీవారు నిరూపించారని అప్పీలు కోర్టువారు తీర్పు చెప్పారు.

సాయంత్రం 45 నిమిషాలు తరువాత బిల్లా, రంగాలకు వెల్లింగ్టన్ అను ప్రదేశం వెళ్ళి ఉన్న తరుణంలో నాయాయిదికి కుట్ర చేసినట్లుగానే తెలియచేయబడింది. బిల్లా తరఫున ఎదుత గీత అ గాయాన్ని చేసారు.

తమకు విధించబడిన శిక్షలపై బిల్లా, రంగాలు చేసుకున్న అప్పీళ్లను ఢిల్లీ హైకోర్టు సెప్టెంబరు 10 నుండి 23 లోపు విచారించింది.

రైతులకు ప్యాసెంజర్ పుస్తకాలు?

ఒక గ్రామంలో ఒకరైతుకు అయిదెకరాల పొలానికి గాను ఆంధ్రలో ఏభైకరాలు భూమిని ఏడాదం పనులుంలో ఆయన కుమార్తెకు ఇచ్చాడు. ఆ తర్వాత కొన్ని సంవత్సరాలు భారంలో కంపి ఆ కుమార్తె పంట పండించుకుంటూ వచ్చాడు. ఆ లోపులో ఆయన ఎందరెందరి కూడా కుమార్తె పేరిట తనే కొన్ని చిన్నవాడు. అలా ఎన్ని పిల్లు సంపత్సరాలు జరిగి ఆయనలో తండ్రి కుమార్తెకు ఏమో ఆశాలు పెట్టారు. తండ్రి పెరిగిపోయి అవసరంతో ఇంటర్లో ఉంటున్నాడు. ఇంటిలో రాష్ట్ర ప్రభుత్వం పుణ్యమా అని రైతులకు పాస్ పుస్తకాలు ఇచ్చే పద్ధతి అమలులోకి వచ్చింది. వా కొండకొలకూ వారే ఎట్టి ఇష్టాలు నిజ రైతు ఆ గ్రామం దాటగానే చెప్పుకున్నాడు. "బాబు అలా ఎందుకు? ఎంతోకాలం వా పేరిట ఉన్నకట్టు ఎన్నావు. ఆ రెండెకరాలకు కూడా వారే పట్టా ఇష్టాలని కుమార్తె వాదించింది. కరణంగారు ఏమి చెయ్యగలరు? తహశీల్దారుగారిని సంప్రదించడానికే 'పే వివేచన ఉందా పడింది? ఇక్కడ ఎంత? అప్పుడు ఇచ్చిన వారి పేరు? స్వీకరించి లాలూ? ఇలాంటి పిలలు గ్రామ దాదాపుగా ఎంత ఉన్నారు? అంతేగాక ఏ ఏడు ఏ పంట పండిస్తారన్న ఆధారం లేదు? ఇంకా ఎంత? ఎంత కాలం? ఇలా ఇలా ఎన్ని ప్రశ్నలు వేయటం జరుగుతుంది

రాజ్‌నారాయణ్ ప్రకటన

బహుగుణ కాంగ్రెసు [ఐ]లో చేరితే యు. పి. మంత్రివర్గంలో మార్పులు

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

న్యూఢిల్లీ, నవంబరు 16 : కాంగ్రెసు, లోక్‌దళ్ పొత్తు కొనసాగుతుందని ఇది పెద్ద యుబ్బందికరమైనదేమీ కాదని లోక్‌దల్ కార్యనిర్వాహక అధ్యక్షుడు శ్రీ రాజ నారాయణ్ నిన్న ఇక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ చెప్పారు.

శ్రీ బహుగుణ ఇందిరా కాంగ్రెసు చేరడానికి నిర్ణయించినప్పటికీ యు పి లో బనారసీదాస్ మంత్రివర్గానికి ఎలాంటిమార్పు లేదని ఆయన అన్నారు

బహుగుణ నాయకత్వాన గల పి ఎస్.డి.కి చెందిన ఎనిమిదినుంది మంత్రులు ముఖ్య మంత్రి బనారసీదాస్‌కు కలుసుకుని ఆయన మంత్రివర్గానికి మద్దతు తెలిపారని, బనారసీదాస్ ఆ మంత్రులతో మాట్లాడుతూ, బహుగుణ గమక ఇందిరా కాంగ్రెసులో చేరితే, ఆయన పట్ల విధేయత ప్రకటించే మంత్రులు వెంటనే రాజీనామా చేయాలని, ఖండితంగా చెప్పారని రాజ పేర్కొన్నారు.

పి. ఎస్. డి మంత్రులు కొందరు, తాము మంత్రి పదవులకు రాజీనామా చేసినా వెలుపల నుంచి మంత్రివర్గాన్ని బలపరుస్తామని, జనతాదళ్ రద్దును కోరబోమని బనారసీదాస్‌తో చెప్పారు.

అభ్యర్థుల ఎంపిక విషయంలో మీకు వరదీసింగ్‌తో విభేదాలు ఉన్నాయా అని ఒక విలేకరి ప్రశ్నించగా రాజనారాయణ్ అభ్యర్థుల ఎంపిక కార్యక్రమం కొనసాగుతున్నదన్నారు.

గతిపాటం జనతా పైపుఉన్నదని, లోక్‌దల్‌కు ఎట్టి అవకాశాలు లేవని జనతా నాయకుడు శ్రీ జగజీవన్‌రామ్ చేసిన ప్రకటన నిజం కాదని రాజ అన్నారు.

ఆంధ్రలో లోక్‌దళ్ 16 సీట్లకు పోటీ

ఆంధ్రప్రదేశ్‌లో లోక్‌దల్ 16 సీట్లకు పోటీ చేయదలచినట్లు తెలుస్తున్నది రాష్ట్ర లోక్‌దల్ కన్వీనరు శ్రీ లచ్చన్న ఎన్నికల వ్యూహంపై ఇక్కడ కేంద్ర నాయకులతో చర్చలు జరిపారు. ఆంధ్రలోని కొన్ని ప్రాంతాలలో ముఖ్యంగా కోస్తా జిల్లాలలో ముక్కోణపు పోటీలు జరిగితే ఇందిరా కాంగ్రెస్ వోట్లు చీలిపోతాయని తద్వారా లోక్‌దల్ గెలవే అవకాశాలు ఉంటాయని లచ్చన్న భావిస్తున్నట్లు తెలుస్తోంది.

జగజీవన్‌రామ్ పేరు బలంమీద జనతాకు హరిజన వోట్లు ఎక్కువగా వస్తాయని లచ్చన్న భావిస్తున్నారు.

అంటే ఏ ఇతర పార్టీకూడా లోక్‌దళ్ వోట్లను చీల్చలేదని ఆయన భావం. కాని రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వెంగళరావు వైఖరి మరో విధంగా వున్నది. ఇందిరా కాంగ్రెసు విషయంలో గతాన్ని ప్రతిపక్షాల తోవ. ఎన్నికల సర్దుబాట్లు చేసుకుని, త్రిముఖ పోటీలను నివారించాలని శ్రీ వెంగళ రావు భావిస్తున్నారు.

ఫిబ్రవరిలో తిరుమలపై 108వ స్వాధ్యాయ జ్ఞాన యజ్ఞం

తిరుపతి, నవంబరు 16 : తిరుమలలో వచ్చే ఫిబ్రవరి 20 నుండి 26వ తేదీ వరకు శ్రీ త్రివండి జియ్యర్‌స్వామివే 108వ స్వాధ్యాయ యజ్ఞం యజ్ఞం జరుగుతుంది

విశ్రేయస్సును కాంక్షించిన భగవానుని ఆశీస్సులకై ఈ యజ్ఞం జరుపుతున్నారు

ఈ యజ్ఞం ఘనంగా నిర్వహించబడుతుందని, 2 వేలమందికి పైగా వేదపండితులు పాల్గొంటారని జియ్యర్‌స్వామి పత్రికా విలేకరులకు చెప్పారు.

కార్మికులలో విద్యావ్యాప్తికి "శ్రామిక విద్యాపీఠం"

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 16 కార్మికుల విద్యావ్యాప్తి నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం కొత్త సంస్థ శ్రామిక విద్యాపీఠాన్ని నెలకొల్పాలని నిర్ణయించింది. ఈ పీఠానికి విద్యాసంస్థ శిఖరం వెంకటాచారెడ్డి అధ్యక్షులుగా ఉంటారు. అధికారులు, అధికారులు కూడ సభ్యులుగా ఉంటారు. ఈ పీఠం ఆధ్వర్యంలో తొలుత రెండు పరిశ్రమలలో విద్యా కేంద్రాలను ఏర్పాటు చేస్తారు పైగా పరిశ్రమకు కేంద్రమైన గుంటూరులో ఒక కేంద్రాన్ని నెలకొల్పుతారు. రెండవ దానిని హైదరాబాదులోని పారిశ్రామికవాడ అయిన సనత్ నగర్‌లో ఏర్పాటు చేస్తారు. కార్మికులలో విద్యావ్యాప్తి నిమిత్తం ఒక్కొక్క కేంద్రానికి రు. 25 లక్షలు కేటాయించారు పరిశ్రమలలో నిర్వహించే కార్మికుల భద్రత స్వాస్థ్యానికి సంబంధించి కూడా ఈ కేంద్రాలలో శిక్షణ ఇస్తారు.

తిరుమల తిరుపతిలో భారీవర్షాలు నీటికొరత సమస్య పరిష్కారం

తిరుపతి, నవంబరు 16 : తిరుమలలో ఈ నెల 13వ తేదీన ముగిసిన ఆరు రోజుల వరుణ జపం ఫలితంగా తిరుమల తిరుపతిలో చుట్టుపక్కల ప్రాంతాలలోనూ భారీ వర్షాలు పడ్డాయి.

ఈ వరుణ జపాన్ని ఏర్పాటు చేసిన తిరుమల తిరుపతి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ పి వి ఆర్ కె ప్రసాద్ ఆనందాన్ని వ్యక్తపరిచారు

ఈ ప్రాంతంలో రెండు రోజులుగా కుండపోతగా కురిసిన వర్షాల ఫలితంగా చెరువులోనూ, జూపులలోనూ నీటిమట్టం పెరిగింది తిరుమల పర్వతమున్న గోగర్భం అన్న కట్టలో నీటి మట్టం 13 అడుగులకు పెరిగింది. దీనితో అక్కడ నెలకొన్న తీవ్రమైన నీటి కొరత సమస్య కొంతవరకు తొలగిపోయింది ఈ వర్షాలవల్ల, సమీప భవిష్యత్తులో పడనున్న వర్షాల వల్ల ఈ సమస్య పూర్తిగా పరిష్కరించబడగలదని ఆశిస్తున్నారు

45 మంది వేద పండితులు దేవాలయ కోనేరులో మోకాలి లోతున నిల్చుని మంత్రోచ్చరణంతో శ్రీ వేంకటేశ్వరునికి అభిషేకాలు చేశారు. [స్వ.వి]

78-79లో 'ఆప్కో' అమ్మకాలు రు. 23 కోట్లు : శివన్న వెల్లడి

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాద్, నవంబరు 16 : 1977—78 సంవత్సరంలో ఆప్కో ఎనిమిది 16 కోట్ల రూపాయల విలువగల అమ్మకాలు జరుగగా, 78—79 సంవత్సరంలో 23 కోట్ల రూపాయల అమ్మకాలు జరిపిందని ఆప్కో అధ్యక్షులు శ్రీ పి ఎస్ శివన్న తెలియజేశారు

శ్రీ శివన్న గురువారం ఇక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఇదే పద్ధతిలో అమ్మకాలు కొనసాగిస్తే వర్తమాన సంవత్సరానికి నిర్ణయించిన అమ్మకాలు 30 కోట్ల రూపాయల లక్ష్యాన్ని తేలు సులభంగా చేరగలదని భావిస్తున్నామన్నారు

రాజమండ్రిలో 12 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న 'వోడర్న్ డైయింగ్ హౌస్' రెండు మాసాలలో పని చెయ్యగలదని, కడప, శ్రీకాకుళం జిల్లాలలో కూడా అటువంటి హౌస్‌లను నెలకొల్పుతున్నట్లు ఆయన చెప్పారు

1977—73లో 350 డిపోలు ఉండగా 78—79 సంవత్సరంలో 425కు పెరిగాయనీ, అదేవిధంగా ప్రాథమిక చేనేత సహకార సంఘాలనుంచి సేకరించిన బట్టల విలువ 11 కోట్ల రూపాయలనుండి 15 కోట్లకు పెరిగిందని శ్రీ శివన్న వివరించారు

ప్రాథమిక చేనేత సహకార సంఘాలు 1060 ఉన్నాయనీ, వాటివద్ద 6నుండి 7 కోట్ల రూపాయల విలువగల వస్త్రాల విలవ ఉన్నాయని ఆయన అన్నారు ప్రాథమిక సంఘాలను చెల్లించవలసిన బకాయిలను మూడున్నర కోట్ల రూపాయల నుండి ఒక కోటి రూపాయలకు తగ్గించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు

1978—79 సంవత్సరంలో తన సంస్థకు తాత్కాలికంగా దాదాపు 40 లక్షల రూపాయల లాభం వచ్చిందని ఆయన తెలిపారు. నిరుపేద వర్గాలకు వస్త్రాల అవసరాలను తీర్చాలన్న ప్రభుత్వ విధానాన్ని దృష్టిలో ఉంచుకొని గత సంవత్సరం 10 కోట్ల రూపాయల విలువగల 20 మిలియన్ మీటర్ల జనతా దోవతులు, చీరలు వగైరాలను ప్రాథమిక సంఘాల ద్వారా ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు

వస్త్రాల ఎగుమతివిగూర్చి ప్రస్తావిస్తూ శ్రీ శివన్న గత ఏడాది 46 లక్షల రూపాయల విలువగల వస్త్రాలను ఎగుమతి చేయగా ఈ యేడాది ఇంత వరకూ 12 లక్షల రూపాయల విలువగల బట్టలు ఎగుమతి జరిగినట్లు చెప్పారు. ఎగుమతులను అభివృద్ధి పరచడానికి ఢిల్లీ, మద్రాసులలో కార్యాలయాలను ప్రారంభించాలని ఆప్కో యత్నిస్తుందని ఆయన అన్నారు

దేశంలో అమ్మకాలను మెరుగుపరచడానికి ఢిల్లీలో మరొక అమ్మకం డిపోను ప్రారంభించడం జరుగుతుందని శ్రీ శివన్న తెలిపారు.

అభ్యర్థులనిర్ణయానికి తీవ్ర ప్రయత్నాలు

[వ పేజీ తరువాయి]

లలో జరగటంలో నిమగ్నం అయినారు

1977 లో ఎన్నికలు జరిగాక మూడేళ్లకు మళ్లీ వచ్చిన ఎన్నికలు ఎన్నిలో ఏమంత ఉత్సాహాన్ని ఇంకా నింపక చేయలేదని, వివిధ రాష్ట్రాల నుంచి అందే వార్తలబట్టి ద్యోతకం అవుతున్నది వాయకులు తమ ప్రసంగాలను ఒకరినొకరు విమర్శించుకోవటానికీ, అవినీతిమయమైనదని తామే పరిష్కారం సాధించగలమని ప్రజలకు చెప్పటానికీ మాత్రమే ఇంతవరకు పరిమితం చేశారు. దేశ ప్రజల దుర్భిక్షానికీ, ద్రవ్యోల్బణానికీ మరి అయిష్టుడు లేగా తరుణంలో తాము పడ్డ వ్యయాన్ని పరిష్కరించుకుంటామని యీ వాయకులు చెప్తున్న ప్రకటనలు, ప్రజలపై హెచ్చు ప్రభావాన్ని కల్గించలేక పోతున్నాయి. ఉత్తరాదిని, ఈశాన్య భాగాన ఆయా రాష్ట్రాలలో యీ క్రింది ప్రత్యేక అంశాలు గమనార్హం.

అస్సాంలో ఇతర జాతీయులుగా అభివర్ణించబడే వారి పేర్లను వోటర్ల జాబితా నుంచి తొలగించి వేయబడే దాకా, ఎన్నికలను వాయిదా వేయాలని గట్టి కోర్కె వ్యక్తం చేయబడింది ఈ మేరకు అఖిల అస్సాం విద్యార్థి యూనియన్ ప్రారంభం చేసిన ఉద్యమానికి అనేకం ప్రాంతీయ పార్టీలు మద్దతునిస్తున్నాయి.

కేంద్రంలో ప్రస్తుత అవద్ధర్మ ప్రభుత్వంలోని మంత్రులు అయిన శ్రీ వేదవ్రత బారువా, శ్రీమతి రసిదాబాక్‌చౌధురీ [ఇద్దరూ కాంగ్రెస్‌వారు] వరుసగా, కామరూపాబాద్, సిల్చార్ నియోజకవర్గాల నుంచి మళ్లీ పోటీ చేసేందుకు నిర్ణయించారు

అదే రీతిగా కాంగ్రెసు మాజీ అధ్యక్షుడు శ్రీ దేవకాంతబారువా, మాజీ మంత్రి శ్రీమతి రేణుకాదేవిబర్కాటికీ [జనతా], వరుసగా నౌగాంగ్, గౌహతీ నియోజక వర్గాల నుంచి పోటీ చేసేందుకు నిర్ణయించారు.

మొత్తం 14 స్థానాలకూ పోటీ చేయగలమని కాంగ్రెసు ఇం కాం. జనతాపార్టీలు ప్రకటించాయి. వామపక్షపు పార్టీలు, 6 నుంచి 8 సీట్లకు పోటీ చేయగల అవకాశం ఉంది. బీహారులో పోటీ చేస్తున్న మూడు ముఖ్యమయిన పార్టీలు ఇం. కాం, జనతా, లోక్‌దల్ అవన్నీ అభ్యర్థుల జాబితాలను ఖరారు చేయటం అవుతున్నది, కాంగ్రెసు ఎన్నికల నిర్వహణకు బుదుర్బుకొనేందుకు లోక్‌దల్ ప్రయత్నం జరుపుకున్నది. సీట్ల సర్దుబాటు విషయంలో లోక్‌దల్, కొన్ని వామపక్షపు పార్టీల మధ్య సంభాషణలు నుంచుకు సాగుతున్నవి స్వర్గీయ ఎం. ఎన్. రాయ్ అనుచరులు అని ప్రకటించుకొంటున్న వారితో కూడిక రాడికల్ ఫ్రంట్ అన్న పార్టీ కూడా లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయాలని అభిలషిస్తున్నట్లు ప్రకటించింది. ముస్లింలీగ్ కూడా తాను నిలబెట్టే అభ్యర్థుల జాబితా ఒకటి అప్పుడే ఖరారు చేసింది

ఎత్తిమ బెంగాల్‌లో వామపక్ష పార్టీల వోట్లు చీలిపోయే అవకాశాన్ని నిరోధించటకు అధికార వామపక్షపు ప్రంటులోని ప్రధాన భాగస్వామి పక్షం సి పి ఐ [ఎం], సి పి ఐ తో సర్దుబాట్లు చేసుకొన్నది. వ బెంగాలుకు ఉన్న 42 లోక్‌సభ సీట్లలో 39 స్థానాలకు, ఫ్రంట్ తన అభ్యర్థుల పేర్లు ఖరారు చేసింది. ఇందులో మార్క్సిస్టు పార్టీ— 31, [వీరిలో 14 మంది అభ్యర్థులు రద్దయిన లోక్‌సభ సభ్యులు], ఫార్వర్డ్ బ్లాక్, ఆర్ ఎస్. పి, వెరి 4 సీట్ల పొవ్వునా పోటీ చేస్తున్నవి రద్దయిన సభలో సభ్యులను మళ్లీ ఈ పార్టీలు నిలబెడుతున్నవి సి పి ఐ వాటాగా 2 సీట్లు కేటాయించారు

అన్ని సీట్లకూ పోటీ చేయాలని భావిస్తున్నట్లు జనతా, ఇం. కాం, కాంగ్రెసు లోక్‌దల్ ప్రకటించాయి కాంగ్రెసు-లోక్‌దల్, ముస్లింలీగ్‌తోనూ, క్రిస్టియన్ డెమొక్రాటిక్ పార్టీతోనూ సర్దుబాట్లు చేసుకున్నవి

ఒరిస్సాలోని మొత్తం 21 లోక్‌సభ నియోజక వర్గాలు దాదాపు అన్నింటిలోనూ ఇం, కాం జనతా, మరియు లోక్‌దల్—కాంగ్రెసు సి పి ఐ మార్క్సిస్టు పార్టీల మధ్య పోటీ చేయటం జరిగి ఆ రీతిగా పోటీ త్రిముఖంగా ఉంటుందని భావించబడుతున్నది. అన్ని సీట్లకూ పోటీ చేయగలమని ఇం కాం జనతాపార్టీ ప్రకటించాయి అయితే పైన చెప్పిన నాలుగు పార్టీల కూటమి సంఘటితంగా అభ్యర్థులను నిలబెట్టగలదా అనేది అందరికీ ప్రశ్నగా ఉన్నది దానికి కారణం అంతర్గత విభేదాలే.

తల్లిపాలు త్రాగే ఆరు మాసాలే జీవితంలో సుఖమైన రోజులు

న్యూఢిల్లీ, నవంబరు 16 : భారత దేశంలో పేద పిల్లలు సుఖవంతోదాలతో తృప్తిగా గడిపేది వారు పుట్టాక మొదటి ఆరు నెలలు తల్లి పాలు త్రాగుతున్నపుడు మాత్రమే అని ప్రఖ్యాత పౌష్టికాహార విషయాల ప్రవీణుడు శ్రీ సి. గోపాలన్ చెప్పారు.

జవహర్లాల్ నెహ్రూ స్మారక ఉపన్యాసమిస్తూ మన పేద గ్రామీణులలో మెచ్చుకోదగిన విషయం తల్లులు తమ బిడ్డలకు రెండేండ్ల వరకు పాలిచ్చే అలవాటు కలిగి ఉండడమేనని అన్నారు. తల్లి పుష్టికరమయిన ఆహారానికి నోచుకోకపోయినా మంచి ప్రమాణం గల పాలు బిడ్డలకు ఇవ్వగలగటం విశేషమన్నారు. వయసు పెరిగేకొద్దీ పిల్లలకు అనేక రకాల వ్యాధులు సంక్రమించటం, అకలి బాధ, పౌష్టికాహార లోపం, సమస్యగా ఎదురవుతున్నాయని వివరించారు మరణాలు అంతగా సంభవించకపోయినా ఉత్పాదన శక్తి లోపించడం, వయోజనులయ్యాక వారి జీవితాలలో శారీరక మానసిక దారిద్ర్యం తక్కువవుతున్నాయి అని అన్నారు.

పట్టణాలు పెరుగుతున్నాయి. వారి శ్రమలు అధికమవుతున్నాయి. వీటి మూలంగా అమూల్యమయిన ఈ సత్యం అనే సంపదను ఎంతకాలం పరిరక్షించుకోగలమో తెలియదు అన్నారు. ఇంకా ఇలా చెప్పారు :

ఉత్పత్తి అయ్యే అహారాన్ని న్యాయముగా అవసరాలను బట్టి పంపిణీ చేస్తే పౌష్టికాహార లోపం అంటూ ఉండదు. ప్రభుత్వానికి 140 లక్షల టన్నుల మిగులు ధాన్యాల నిల్వ సమస్య అయింది.

కాని నాలుగున్నర కోట్ల మంది చిన్న పిల్లల ఆహారంలో లోపం, కొరత అంటూ ఉండకుండా చేయడానికి 15 లక్షల టన్నులు చాలు. సౌభాగ్యవంతమయిన దేశంలో కోట్లాది జనం ఆకలితో మాడడం మాడగా విస్తృతమైన మన సంపదలు వృథా అవుతున్నాయి అని నెహ్రూ చెప్పిన విషయం పరియిన దేనని తోస్తున్నది. ప్రజాస్వామ్య వ్యవస్థలోనే మన బాలల స్థితిగతులు మెరుగుపడ వచ్చునని. అది మనం కీ. శే. నెహ్రూ స్మృతి చిహ్నంగా చేయుగలిగే గొప్ప సేవ

యజమానిని హత్యచేసి నగలతో పరారైనవ్యక్తి అరెస్టు

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాదు, నవంబర్ 16 : హైదరాబాద్‌లో పీర్కాంకాకు చెందిన వడ్డీ వ్యాపారిని ఈ నెల ప్రారంభంలో హత్యచేసి నగలను అపహరించిన వ్యక్తిని అరెస్టుచేసి దొంగిలించబడిన పద్నాలుగు లక్షల రూపాయిల విలువయిన వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు నగర పోలీసు కమిషనర్ శ్రీ పి వి. పవిత్రన్ తెలియజేశారు.

వడ్డీ వ్యాపారి శ్రీ కిషన్‌రావును, ఆయన ఇంట్లో నౌకరుగా పనిచేస్తున్న పాండురంగనే వందు ఈ నెల ఒకటవ తేదీన హత్య చేశాడు. ఇతను మహారాష్ట్రలోని మండపూర్ కుచెందిన వాడు. అతను యజమానిని హత్యచేసి పద్నాలుగు లక్షల రూపాయిల విలువయిన బంగారు నగలను దొంగిలించినట్లు, శ్రీ పవిత్రన్ నేడిక్కడపత్రికా విలేకరులకు తెలియజేశారు

హత్య జరిగిన రాత్రే నేరస్థుడు ఒక ప్రయివేట్ టాక్సీలో బొంబాయికి వెడుతుండగా హైదరాబాద్‌కు సుమారు రెండు వందల నలభయి అయిదు కిలోమీటర్ల దూరంలో ఒమెర్గా వద్ద ప్రమాదం జరిగి టాక్సీ డ్రైవరీ బాబా మియా అక్కడికక్కడే మరణించగా, నేరస్థునికి స్వల్పంగా గాయాలు తగిలాయని శ్రీ పవిత్రన్ వివరించారు.

నేరస్థుని, అతనివద్ద నగలను చూసి అనుమానించిన ఒమెర్గా సబ్‌ఇన్స్పెక్టర్ అతనిని అరెస్టుచేసి సెంట్రల్ క్రైం స్టేషన్‌కుతరలించారని, ఆయన చెప్పారు. ఈ సమాచారం అందిన వెంటనే పోలీసు అసిస్టెంట్ కమిషనర్ [నేరాలు—3] శ్రీ పి. పద్మారావు, ఐ. పి. ఎస్. టీమ్—1 సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ ఒ.ఎం.భారతి తమ సిబ్బందితో ఒమెర్గా వెళ్ల నేరస్థుని, దొంగిలించబడిన వస్తువులను యిక్కడకు తీసుకు వచ్చారని ఆయన వెల్లడించారు.

పోలీసు డిప్యూటీ కమిషనర్ ఆధ్వర్యంలో దర్యాప్తు జరుగుతున్నదని, ఈ కేసులో ఉస్మానాబాద్ పోలీసు సూపరింటెండెంట్, ఒమెర్గా సబ్‌ఇన్స్పెక్టరీసంపూర్ణ సహకారాన్ని అందజేశారని, శ్రీ పవిత్రన్ తెలిపారు.

మద్రాస్ మార్కెట్

మద్రాసు నవంబరు 16

	రూ	పై
తెరుపుమెరుపువు	315	00
తెరుపుమెరుపూనా రెడి క్వీం.	940	00
అమ్మకంవన్నుతో నవో తెరుపుమెర		
మూనా చిల్లరధరి కిలో	10	50
నవంబర్ 16 కి డబ్బా		
అమ్మకంవన్నుతోనవో	192	200
ఫ్రంట్ తెరుపుమెరుపూనా	185	192
సామాటన్	945	00
ముదుర క్వీం మద్రాసు	705	00
గోయుపు పద్ద	122	00
కొబ్బరినూనె డబ్బా	273	00
చిల్లరధరి	17	00
పువ్వుల మూనా	990	00
శగోవార్కు	190	00
చిల్లరధరి 20కి బస్తా	12	50
తెరుపుమెరుపెక్కి	104	00
పంచదార	287	00
డి. 30—	287	00
వారీపిల్లరీ	2345	00
పిస్టాల్	23	70
కలోర్‌సిల్వరీ	2320	00
బంగారం	1235	00
22క్యారెట్ బంగారం	114	50
మద్రాసు కొడిగుడ డజను	4	56

బస్సు ప్రమాదంపై మెజిస్టీరియల్ దర్యాప్తు: రెవిన్యూమంత్రి వెల్లడి

నెల్లూరు, నవంబరు 16 : నెల్లూరు జిల్లాలోని సైదాపురం కాజువే వద్ద ఇటీవల సంభవించిన ఘోరమయిన బస్సు ప్రమాదంలో మృతదేహాల గాలింపుకు వాగు దిగువ భాగాన అన్వేషకుల బృందాలు నిర్వర్తిస్తున్నాయి. సుందారు, తిప్పగుంటపాలెం, తిమ్మనపట్టం గ్రామాల వద్ద మృతదేహాల కోసం తీవ్రమైన అన్వేషణ జరుగుతోంది.

ప్రమాదస్థలాన్ని దర్శించిన రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ ఎన్. జనార్దనరెడ్డి ఈ దుర్ఘటనపై అవసరమయితే మేజిస్టీరియల్ విచారణ జరిపించగలమని పత్రికా విలేకరులకు తెలియజేశారు.

ఈ బస్సు ప్రమాదంలో మృతిచెందిన వారి బంధువులు ప్రస్తుతం గూడూరులో ఉన్న నెల్లూరుజిల్లా జాయింట్ కలెక్టరును కలుసుకుని తమవారి గుర్తులు తెలియజేస్తే మృతదేహాలను అప్పజెప్పబడతాయి.

మృతదేహాలను ప్రజలు గుర్తించడానికి వీలుగా గూడూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉంచుతారు. శవాలను పోస్ట్‌మార్టం జరుపకుండా బంధువులకు అప్పగించడం జరుగుతుందని అధికార ప్రతినిధులు చెప్పారు. [స్వ. వి.]

మెస్సర్స్ గుజరాత్ సేవింగ్ యూనిట్ (ప్రై) లిమిటెడ్.

7 నవంబరు 1979న బొంబాయిలో జరిగిన డ్రా (79 అక్టోబరు నెలకుగాను నిర్వహించిన డ్రా)

పారసమని గ్రూపు : 53వ డ్రా :

1.వ లక్కీనెంబరు : 24687 రు. 1000 | 3వ లక్కీనెంబరు: 05286 రు 500
2వ లక్కీనెంబరు : 10703 రు. 500 | 4వ లక్కీనెంబరు: 04724రు. 500
5వ లక్కీనెంబరు : 11695 రు. 500.

ప్రకటన

ఎస్. ఇ. బి. ఇ., కాట్టెడాన్ మరియు బి. డి ఎ, కుకట్‌పల్లి మరియు జీడిమెట్లలో కేటాయింపుకై ఖాళీ ప్లాట్లు ఏమీ లేవని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

ఈ పరిశ్రమికాభివృద్ధి ప్రాంతాలలో ప్లాటుల కేటాయింపుకై పారిశ్రామికవేత్త ఇనుండి ఏవిధమైన దరఖాస్తులు స్వీకరించడం జరుగలదనికూడ తెలియజేయడమైనది.

కాట్టెడాన్‌లో అదనంగా స్థలాన్ని సేకరించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్లాటుల తయారైన వెంటనే, ఈ విషయం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయబడును.

మేనేజింగ్ డైరక్టర్,
ఎ. పి. ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్
6వ అంతస్తు, 5—9—58/బి, బషీర్‌బాగ్, హైదరాబాదు—500029

DIPR No 86 C4/Advt/79

ప్రపంచ మార్కెట్లలో పరిస్థితి దృష్ట్యా

దారపొగాకు సాగు విస్తీర్ణం తగ్గింపునకు సిఫార్సు

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

గుంటూరు, నవంబరు 16 : ఆరవ పంచవర్షప్రణాళిక అంతానికి [1978—83] ఆంధ్రప్రదేశ్, కర్నాటకలో లక్షా ఇరవై వేల హెక్టార్లు తేలిక భూములలో [లైట్ సాయిల్స్] వర్జీనియా పొగాకును సండింగ్‌లనే లక్ష్యాన్ని 90 వేల హెక్టార్లకు తగ్గించవలసిందని పొగాకు బోర్డు అంతర్జాతీయ వాణిజ్య కేంద్రం [ఐటిసి] కలసి భారతప్రభుత్వానికి సిఫార్సు చేశారు. పొగాకు బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు డా. పి. కె. రామయ్య, అంతర్జాతీయ వాణిజ్య కేంద్రం ప్రతినిధి శ్రీ ఆర్. ఎ. కొండిని బరోపా, ఆఫ్రికాలలో భారత పొగాకు మార్కెట్ పరిస్థితులను విచారించి పైన నిర్ణయానికి వచ్చారు 1982—83కు భారత్ నుంచి 82 వేల టన్నుల వర్జీనియా పొగాకు ఎగుమతికి మాత్రమే అవకాశం ఉండగలదన్న బట్టి అనేక దశాబ్దాలుగా ఇక్కడి ఎర్రతోడి పొలాలపరు పండిస్తున్న పొగాకు ఎగుమతులుకొనుటకు క్షీణించుచున్నవి కాబట్టి పై తగ్గుదలలు తప్పలేదు.

ఈ విషయాలను పొగాకు బోర్డు అధ్యక్షుడు శ్రీ కోట పున్నయ్య నిన్న ఇక్కడ పొగాకు సదస్సులో పై ఇద్దరి నివేదికను విడుదల చేసిన సందర్భంలో వెల్లడించారు

పదస్సును ప్రారంభం చేసిన శ్రీ ఎన్. చక్రవర్తి తమ ప్రసంగంలో పొగాకు సమస్య లపై తమ సంఘం నివేదిక తుది రూపమిస్తోందని, ఎగుమతుల సుంకం సమస్య పొగాకు బోర్డు పంపిన సిఫార్సులను కేంద్ర వాణిజ్య శాఖ పరిశీలిస్తున్నదని అన్నారు.

ఇండియన్ టుబాకో అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ కె బలరామరాజు ప్రసంగిస్తూ కేంద్రప్రభుత్వం తక్షణ తరుణాలు చూపకపోతే ఆంధ్రప్రదేశ్‌లో వర్జీనియా పొగాకునకు భవిష్యత్తు ఇక ఉండబోదని హెచ్చరిక చేశారు

మరో గ్రంథాలయోద్యమం అవశ్యకత : విశాఖ డి ఐ. జి ఉద్ఘాటన

విశాఖపట్నం, నవంబరు 16 . ప్రజాస్వామ్య అర్థణకై ప్రజలలో విద్యేచ్ఛ, బాధ్యతలను పెంచేందుకు స్వర్గీయుడైన గాడిచర్ల హరి సర్వోత్తమరావు, అయ్యంకి రమణయ్యలు గతంలో నిర్వహించినట్లుగా మరో గ్రంథాలయోద్యమం యొక్క అవశ్యకతను గురించి విశాఖ డి. ఐ. జి. ఎస్ పోలీసు శ్రీ ఆర్. ప్రభాకరరావు వర్ణించారు.

స్థానిక కేంద్ర గ్రంథాలయంలో బుధవారంనాడు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను శ్రీ ప్రభాకరరావు ప్రారంభోత్సవ చేశారు.

ప్రజలకు అందుబాటులో విద్యాసదుపాయాలుండాలని ఆయన అన్నారు.

ఆధునిక సాంకేతిక గ్రంథాలతో పాటు పరిశ్రమలవారు గ్రంథాలయాలను నడపాలని ఆయన సూచించారు.

మున్సిపాలిటీలు, పంచాయితీ సమితులు రెవిన్యూ అదాయంలో గ్రంథాలయం పన్ను రేటు రూపాయికి ఇప్పుడున్న 6 పైసల నుండి 8 పైసలకు పెంచాలని, వసూలు చేయబడిన మొత్తానికి స్యూబింగ్ గ్రాంట్ మంజూరు చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ సభ్యుడు శ్రీ బుర్రా సూర్యనారాయణ మూర్తి ప్రభుత్వాన్ని కోరారు.

గ్రంథాలయ సంస్థ ప్రతి ఏడాది ఒకటి, రెండు ప్రాథమిక పాఠశాలలను దత్తత చేసుకొని, అక్కడ చాలా గ్రంథాలయాలను స్థాపించాలని ఆంధ్ర విశ్వవిద్యాలయం గ్రంథాలయ శాస్త్ర శాఖాధిపతి శ్రీ కె. నారాయణరెడ్డి సూచించారు.

జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీ గోపాలకృష్ణ మూర్తి తొలుత స్వాగతం చెప్పారు.

నియంతృత్వ శక్తులపై పోరాటం విజయలక్ష్మి పండిట్ సూచన

బొంబాయి, నవంబరు 16 : లోక్‌సభకు జరగనున్న మధ్యంతర ఎన్నికలు, మానవ హక్కుల పరిరక్షణకై కృషి చేసేవారికి ప్రజలను అప్పగించడం కోసం అధికారాన్ని కోరేవారికి మధ్య పోటీ అని శ్రీమతి విజయలక్ష్మిపండిట్ నిన్న పేర్కొన్నారు.

ఇక్కడ ఒక బహిరంగ సభలో శ్రీమతి పండిట్ మాట్లాడుతూ, చిత్తశుద్ధి కలవారు నైతికశుద్ధనర్తనులు, సమానత్వం పట్ల విశ్వాసం కలవారిని ఎన్నుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

నియంతృత్వ దోరణుల ప్రలోభములను అపాయం లేని అయిన విధానంగా స్వీకరించాలని కూడా శ్రీమతి పండిట్ కోరారు.

దేశంలో శాంతిభద్రతలు క్షీణించి, ఆర్థిక వ్యవస్థ సంక్షోభితమై ఉన్నప్పుడు తరుణంలో ఎన్నికలు ప్రజలకు రుద్దబడిన పని అవుతుందని అన్నారు. అయితే ప్రజలను మోసం చేయజాలరని, వారు అన్నివిధాల పరిస్థితి అయిన ఎంపిక చేస్తారని అవి తెలిపారు.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada.
Phones: 75667 & 75228.

గూడూరు సమీపమములోని బస్సు ప్రమాదస్థలాన్ని లింకిస్తున్న రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ ఎన్. జనార్దనరెడ్డి

గూడూరు సమ



విజయవాడ—కైలజలో 2 వారముల ఏనూళ్లు మొత్తం రు. 1,02,390







బాలల దినోత్సవ సందర్భంగా లాల్‌బహదూర్ స్టేడియంలో బడి పిల్లలు కవాతు జరుపుతున్న దృశ్యం.

క్రీడారంగం

రాజా రవిశేఖర్‌కు జాతీయ చదరంగం ఛాంపియన్‌షిప్

విజయవాడ, నవంబరు 16 : తమిళ నాడుకు చెందిన రాజా రవిశేఖర్ నాలుగు సంవత్సరాల తర్వాత జాతీయ చదరంగం ఛాంపియన్‌షిప్‌ను పునః స్వాధీనం చేసుకొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మహమ్మద్ హుసేన్ ద్వితీయస్థానం పొందారు.

15వ రౌండ్ తర్వాత ఆయా క్రీడాకారులకు లభించిన పాయింట్లు : ఆర్. రవిశేఖర్ [తమిళనాడు] 12 పాయింట్లు, మహ్మద్ హుసేన్ [ఆంధ్రప్రదేశ్] 10 పాయింట్లు, రఫీక్‌ఖాన్ [మధ్యప్రదేశ్] తొమ్మిదిన్నర పాయింటు వి. టి. మణి [మణిపూర్] 9 పాయింట్లు, రవిహెగ్డే, వి. రవికుమార్‌లు చెరి ఎనిమిదిన్నర పాయింట్లు, ఎస్. నజీర్‌ఆలీ, టి. ఎస్. పరమేశ్వరన్ ఎనిమిదిన్నర పాయింట్లు, ఏ. ఎం. మహంతి, ఎస్. హుసేన్ ఏడున్నర పాయింట్లు, ఆర్. శ్రీధరన్, అబ్దుల్ జబార్ ఆరున్నర పాయింట్లు, ఎస్. ఏ. షా ఆరు పాయింట్లు, ఆర్. ఎస్. గుప్తా 5 పాయింట్లు పి.హెచ్. సత్యన్నారాయణ నాలుగున్నర పాయింట్లు, ఎస్. నీలకంఠన్ 4 పాయింట్లు ఏ. ఒ. సింగ్ రెండున్నర పాయింట్లు.

బాడ్మింటన్ పోటీలు

విజయవాడ, నవంబరు 16 : కడపలో జరగనున్న అంతర్ జిల్లా బాడ్మింటన్ పోటీలకు పెనుకొండ జిల్లా జట్టును ఎంపిక చేయడానికి నవంబరు 30, డిసెంబరు 1, 2 తేదీలలో కృష్ణా జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంఘం పురుషులు, స్త్రీలు, బాలురు, బాలికలు 18 ఏళ్ల లోపు బాలురు, 24 ఏళ్ల లోపు బాలికలకు పోటీలు నిర్వహిస్తుంది. శ్రీ ఎం. ఒ. బి. పటేల్, కార్యదర్శి సిటీ బాల్ బ్యాడ్మింటన్ సంఘం, మునిసిపల్ స్టేడియం, విజయవాడకు ఎంట్రీలు 23వ తేదీలోగా పంపాలి.

ఆసియా వాలీబాల్ పోటీలో భారత్ జట్టు

న్యూఢిల్లీ, నవంబరు 16 : డిసెంబరు 16 నుంచి 23 వరకు బహరీన్‌లో జరగనున్న ఆసియా పురుషుల వాలీబాల్ పోటీలలో భారత తరఫున పాల్గొనే జట్టును రణ్‌వీర్‌సింగ్ [ఉత్తరప్రదేశ్] నాయకత్వం వహిస్తారు.

బలదేవ్‌సింగ్, శ్రీధర్, దల్వంత్‌సింగ్, దంర్‌సింగ్, సురేష్‌మిశ్రా, ఆర్. కె. [illegible]

కన్నులపండువగా బాలలదినోత్సవాలు

పొన్నూరు, నవంబరు 16 : పొన్నూరు లయంలో బాలల దినోత్సవం జరిగింది. లోని 13 మునిసిపాలిటీ పాఠశాలల్లో గత బుధవారమునాడు బాలల దినోత్సవాలు నయనానందకరముగా జరిగాయి.

ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు భావనారాయణ స్వామి గ్రంథాలయ ప్రాంగణంలో శ్రీమతి బి. సులోచన బహుమతులనందజేశారు.

బహుమతి ప్రదానోత్సవ సభకు మునిసిపల్ కమిషనరు శ్రీ బి. లక్ష్మీనరసయ్య అధ్యక్షత వహించారు.

విద్యతోపాటు సాంస్కృతిక క్రీడా కార్యక్రమాలను విద్యార్థులు పెంపొందించుకోవాలని శ్రీమతి సుజ్ఞానం ఉద్బోధించారు.

ప్రముఖ రచయిత శ్రీ కోగంటి రాధాకృష్ణమూర్తి జాతీయ పతాకావిష్కరణ చేశారు.

పండిట్ నెహ్రూ అడుగుజాడలలో నడవాలని శ్రీ కె. రాధాకృష్ణమూర్తి, శ్రీ ఉప్పల వెంకటాపయ్య బాలబాలికలను ఉద్బోధించారు.

ఈ కార్యక్రమములో గ్రామంలోని 3 పాఠశాలల బాలబాలికలు 500 మంది పాల్గొన్నారు.

సాయంత్రం 4 గంటలకు గ్రంథాలయములో బాలల విభాగానికి గ్రామ పంచాయితీ కార్యనిర్వహణ అధికారి శ్రీ డి. వి. ఎస్. బి. విశ్వనాథ్ ప్రారంభోత్సవం చేశారు.

సందిగామలో

సందిగామ అభ్యుదయ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం వైభవంగా జరిగింది.

శ్రీమతి కె. జి. కమలమ్మచే పాటలు, ఆటల పోటీలు, నగర సంకీర్తనము నిర్వహింపబడినవి.

శ్రీ పాన్నగంటి వెంకటేశ్వరరావు పతాకావిష్కరణ చేశారు.

బాలల దినోత్సవం ప్రాముఖ్యతను గురించి శ్రీ ఆర్. జనార్దనరావు వివరించారు.

శ్రీ టి. శ్రీరామకృష్ణ వందన సమర్పణ చేశారు.

—:o:—

తూర్పు గోదావరిలో డీసిల్ వినియోగదార్ల వాహనాల సమోదు

కాకినాడ, నవంబరు 16 : తూర్పు గోదావరి జిల్లాలోని డీసిల్ వినియోగదారులు వారు తమ తమ వాహనాలకు, తాము సాధారణంగా డీసిల్ ఆయిల్ పొందుతున్న బంకువద్ద ఈ నెల 17 లోగా నమోదు చేయించుకోవలసి జిల్లా కలెక్టరు ఒక ప్రకటనలో తెలిపారు.

మోటారుకోచ్ నిర్మిత ఫారాలలో భర్తీ చేసి దాఖలు చేయాలని, పారాలు, ఫారంలో ముద్రింపబడిన రేటుకు బంకుల దగ్గర విక్రయిస్తాయని, వివరాలను తాసీల్దార్‌ను కలుసుకొని పొందవచ్చునని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. (స్వ.వి.)

విద్యాలయాలలో సమ్మెలు

విచారకరం : డా. గోపాలరెడ్డి విమర్శ

నెల్లూరు, నవంబరు 16: కళాశాలలో విశ్వవిద్యాలయాలలో జరుగుతున్న ప్రస్తుత ఆందోళనలు, సమ్మెలు, తలుపుకొంటే దుఃఖంగా వుందనీ శాంతియుత నా చెవిన పడకూడదని కోరుకుంటున్నానని నా రాజకీయ జీవితం అయిపోయిందనీ, ప్రస్తుతం మిగిలింది సంస్కృతి కలాపాలేనని నిన్న కావలిలో జవహర్ భారతిలో జరిగిన సభకు అధ్యక్షత వహించిన, ఉత్తరప్రదేశ్ మాజీ గవర్నరు, ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ అధ్యక్షులు అయిన డాక్టరు కె. గోపాలరెడ్డి ఉద్ఘాటించారు.

మనం కేవలం వర్తమానకాలం, భవిష్యత్‌కాలం మాత్రమే కాకుండా భూతకాలం గురించి కూడా ఆలోచించాలనీ, చరిత్రలో అన్ని విషయాలూ మరచిపోయినా కొన్ని ఉజ్వల విషయాలను జ్ఞాపకం పెట్టుకోవాలనీ శ్రీ గోపాలరెడ్డి పేర్కొన్నారు.

నవ దేశంలో ప్రతిఒక్కరికీ రెండుపూటల తిండీ, గుడ్డ, కలిగి పేద బిడ్డలు చదువుకోవటానికి అవకాశం వుండి గౌరవంగా బ్రతికే రోజు ఎప్పుడయినా ఈ దేశంలో వస్తుందా? అని అన్నారు.

మనకు ఏసమస్యా లేకపోయినా ఆరవటానికి ఒకవోరు ఉందనీ, రెండు చేతులున్నాయనీ రెడ్డిగారు చెప్పారు.

శ్రీ దేశభట్ల, విశ్వనాథం, డాక్టరు వోరుగంటి రామచంద్రయ్యలకు, కావలి విశ్వోదయవారు ఘనంగా సన్మానం జరిపి, విశ్వోదయ సంస్థతో జీవిత పర్యంతం ఇచ్చారు.

శ్రీ భుజంగరాయశర్మ, శ్రీ ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి మాట్లాడారు. కాలేజి ప్రిన్సిపల్ శ్రీ వై. వి. చలపతిరావు మాట్లాడుతూ విశ్వోదయలో ఏసమస్యా ఆదర్శాలు నిలిచివున్నాయనే అనుమానం వుంటే దానికి కీర్తిశేషులు డాక్టర్ పుచ్చలపల్లి రామచంద్రారెడ్డి కారణమనిఅన్నారు.

తొలుత, కాలేజి రెక్టార్ శ్రీ డి. రామచంద్రారెడ్డి స్వాగతం పలికిరి. శ్రీ ఎస్. వి. రమణయ్య వందన సమర్పణ చేశారు.

పరిశోధనలు రెండు విధాలనీ కొన్ని పరిశోధనలు శాస్త్రజ్ఞుల మధ్య పాగే పరుగుపందెంలో వెలుగులోకి వస్తాయనీ, కొంచెం వెనుకా ముందుగా శాస్త్రజ్ఞులెవరయినా యీ నూతనాంశాలను కనిపెట్టగలరనీ కాని రెండవకోవకు చెందిన పరిశోధనలు స్వయం ప్రతిభావంతులై ఒంటరిగా విజిగిషతో సాగిస్తారనీ, వీరు జన్మించి యుండకపోతే, ఆ పరిశోధన ఫలితాలే, ప్రపంచానికి లభ్యంగాకపోవచ్చునని శ్రీ ఐన్‌స్టీన్ యీ ఉత్తమ శ్రేణి శాస్త్రజ్ఞులతో అగ్రగణ్యులనీ నిన్న ఉదయం కావలిలో జవహర్ భారతి కళాశాలలో జరిగిన, విశ్వోదయ సంస్థ వక దినోత్సవ సభకి అధ్యక్షత వహించిన శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ఫిజిక్స్ శాఖ అధిపతి డాక్టరు పి. జయరామరెడ్డి, ఉద్ఘాటించారు.

ప్రధాన ఉపన్యాసకులుగా విచ్చేసిన ఉస్మానియా యూనివర్శిటీ మహిళా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వనజ అయ్యంగార్ ప్రసంగిస్తూ ప్రముఖ మానవతావాది, జవహర్లాల్ జన్మదిన ఉత్సవ దినమున, శాంతి కాముకుడయిన శాస్త్రవేత్త ఐన్‌స్టీన్ సంస్మృతికి నివాళులు అర్పించటం సమంజసముగానున్నదనీ, ప్రపంచ చరిత్రలో 1905 సువర్ణాక్షరాలతో లిఖించవలసిన సంవత్సరమనీ, ఆ యేడాది 24 ఏండ్ల యువకుడు సేలెంట్ ఆఫీసులో గుమాస్తాగా ప్రపంచానికి నాలుగు నూత్న శాస్త్రీయ అంశాలు అందించారనీ వారే ఐన్‌స్టీన్ అనీ వారి పరిశోధనలు భవిష్యత్ మానవాళి పురోగతికి, విజ్ఞానశాస్త్రమెప్పుడు ముందడుగుగా పరిణమించిందనీ ఐన్‌స్టీన్ కనుగొనిన, పాపేక్షాది సిద్ధాంతాల పీఠ సుదీర్ఘ అధిరోహణ చేశారు.

సభ్యులకు లోలుత కాలేజి రెక్టార్ శ్రీ డి. రామచంద్రారెడ్డి స్వాగతం పలికిరి. కాలేజి ప్రిన్సిపల్ శ్రీ వై. వి. చలపతిరావు వందన సమర్పణ గావించిరి. [స్వ. వి.]



వయోజన విద్యా వ్యవహారాలలో యూనివర్శిటీకి హెచ్చు అధికారం

— టి. టి. డి. ఎగ్జిక్యూటివు ఆఫీసరు సూచన

తిరుపతి, నవంబరు 16 : ఆంధ్రప్రదేశ్ ఎస్. ఎస్. ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్లకు యు.జి.సి. జాతీయ వయోజన విద్యా కార్యక్రమ వ్యవహారాలశాఖలవారు ఏర్పాటు చేసిన ఆరురోజుల శిక్షణ కార్యక్రమానికి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం సెనేటు హాలులో టి. టి. డి. ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ ఏ. వి. ఆర్. కె. ప్రసాద్ 14వ తేదీ ఉదయం ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీ ప్రసాద్ వయోజన విద్యావిధానానికి గల ప్రాముఖ్యతను గుర్తించి ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా ప్రోగ్రాం ఆఫీసర్లకు విజ్ఞప్తి చేశారు. వయోజన విద్యా విషయాలకు సంబంధించిన పాఠ్యాంశాలను రూపొందించడానికి విశ్వవిద్యాలయానికి హెచ్చు అధికారం ఉండాలని, ప్రభుత్వం ఒక్క ఆర్థిక వ్యవహారాలను మాత్రమే చూడాలని దీనివలన ఏ ప్రాంతానికి ఆ ప్రాంతంలో వినియోగించడానికి కార్యక్రమం సవరీకృతం కావడానికి వీలుకుతుందని ఆయన అన్నారు.

సమాజసేవానికి అధ్యక్షులు ఎమెరిటస్ ప్రొ. ఎం. వి. రామశర్మ ప్రసంగిస్తూ వయోజనాత్మక కార్యక్రమాలపాలో పాల్గొన్నవారు సమాజంలోని అధిక సంఖ్యాకులపట్ల తమకు గల బాధ్యత గుర్తించి ఆప్యాయంగా కోరాలని, నిరక్షరాస్యుల అభ్యున్నతి కొరకు ఏర్పడిన కార్యక్రమాలలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

వయోజన విద్య కార్యక్రమాల డైరెక్టరు డా. ఎం. నాథాయణ ఎలిదులకు స్వాగతం చెబుతూ [illegible] వెంకటేశ్వర విశ్వవిద్యాలయ ప్రాంతంలోని 30 [illegible] [illegible] ఉన్నారని [illegible] [illegible] ఎస్. ఎస్. ఎస్. [illegible] ఎస్. ఎస్. ఎస్. [illegible] డైరెక్టరు శ్రీ ఎం. నారాయణనాయుడు ప్రసంగిస్తూ వయోజన విద్య కార్యక్రమం అమలులో ఎస్. ఎస్. ఎస్. ప్రమేయాన్ని వివరించారు.

శ్రీ బి. నిరంజనరెడ్డి వందన సమర్పణ గావించారు. [స్వ. వి]

విజయవాడలో వైద్య కళాశాలతో కూడిన జనరల్ ఆసుపత్రి ఆవశ్యకత

విజయవాడ, నవంబరు 16 : పెరిగిపోయిన పట్టణ జనాభాకు తగినట్లుగా ప్రస్తుతం ఉన్న ఆసుపత్రి లేదనీ, విజయవాడలో వైద్య కళాశాలలో కూడిన జనరల్ ఆసుపత్రి ఏర్పాటుకావలసిన అవ్యాకత ఎంతైనా ఉన్నదని రాష్ట్ర అంచనాల సంఘానికి ఇక్కడ పలువురు విజ్ఞప్తి చేశారు.

కమిటీ విజయవాడ ఆసుపత్రిని 14వ పరిశీలించింది. కృష్ణా జిల్లా దళితవర్గాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ బి. ఎస్. భాస్కరరావు ఒక వినతిపత్రాన్ని సమర్పించారు.

శ్రీ ఏ. వి. జి. రాజు ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్న కాలంలో అటువంటి ఏర్పాటు ఒకటి రూపొందించబడి, స్థల సేకరణ జరిగినా, కొందరు స్వార్థపరులు రాజకీయ ప్రాంతీయ అంశాలలో ఆ పథకం బుట్టదాఖలు చేయబడిందని, రాష్ట్రం నడిబొడ్డున ఉన్న విజయవాడ పట్టణంలో ఆ పథకం అమలు కొరకు ఏ ఆటంకాలు ఎదురవుతాయో తెలుసుకుని శ్రీ రావు ఒంగూరు కోరారు.

రోగుల సంఖ్య పెరిగిపోయిందని, రోడ్డు ప్రమాదాల సంఖ్య కూడా హెచ్చుగా ఉంటున్నదని అధికారులు వివరించారు.

రోజూ 2 వేల మంది రోగులు వస్తుండగా, వారికి తలదాచుకొనేందుకు వసతి లేక ఎండకు వర్షానికి రక్షణ లేకుండా పడి ఉండాల్సి వస్తున్నదని ఆయన తెలిపారు.

310 పడకలు ఉండగా, ప్రమాదాల్లో గాయపడిన వారికి, స్త్రీలకు, ప్రత్యేకకేసులకు కుష్ఠు రోగులకు సోగా, 30 పడకల మాత్రం మిగులు ఉన్నవని కనీసం మరో 200 పడకలైనా విస్తరించవలసి ఆయన సూచించారు.

భవనాలకు మరమ్మతులు చేసి విస్తరించాలని అధునిక పరికరాలు ఏర్పాటు చేయాలనీ, పోస్టు మార్టం గదిని అధునికం చేయాలనీ, వైద్యులు గృహవసతి కల్పించాలని, అసుపత్రి ప్రాంగణంలోని రోడ్లు బాగుచేయాలని, అయిన విజ్ఞప్తి చేశారు.

మునిసిపల్ ఆసుపత్రులు ప్రభుత్వం స్వాధీనం చేసుకుని, మెరుగుపరచాలని కూడా శ్రీ రావు కోరారు.

కూచిపూడిలో

తెనాలి తాలూకా కూచిపూడి శాఖ గ్రంథాలయ ప్రాంగణంలో బాలల దినోత్సవం, గ్రంథాలయ వారోత్సవాలను గురించి శ్రీ వెంకటసుబ్బయ్య, శ్రీ డి. రంగారెడ్డి, శ్రీ ఎస్. నారాయణ ప్రసంగించారు.

తొలుత గ్రంథాలయ అధికారి శ్రీ వై. శ్రీరాములు స్వాగతం పలికారు, బాలబాలికలకు మిఠాయిలు పంచిపెట్టారు.

గుజరాత్ సేవింగ్స్

సభ్యులందరికీ అడ్వాన్స్ లోన్

లేదా బ్యాంక్ గ్యారంటీ యివ్వబడును.

మా కృష్ణా వెంకటేశ్వర, బాలాజీ, తిరుమల తిరుపతి పద్మావతి, శ్రీదేవి, భూదేవి మరియు మహాదేవి గ్రూపుల గౌరవ సభ్యులందరూ మరియు యితర గ్రూపుల సభ్యులు ఈ అవకాశమును సద్వినియోగపర్చుకొనవచ్చును

(ఎ) సభ్యులకు తిరిగి చెల్లించే మొత్తానికి రక్షణగా బ్యాంక్ గ్యారంటి.

సభ్యులు తాము తిరిగి తీసుకొనే మొత్తానికి బ్యాంకు గ్యారంటీని కొనుక్కొనేటట్లయితే, బ్యాంకు గ్యారంటీ ఉసుము క్రింద రు.10/- లు చెల్లించి. వారు తమకు తప్పక అన్ని వాయిదాలు చెల్లించి గాని లేదా బకాయి వున్న వాయిదాలు చెల్లించినప్పుడుగాని బ్యాంకు గ్యారంటీని పొందవచ్చును.

(బి) అడ్వాన్సు లోను

యిప్పటి వరకు 10 వ్రాశి వరకు నిర్వహించియున్న మా గ్రూపుల సభ్యులు వారికి తిరిగి చెల్లించే మొత్తములో 70% వరకు అడ్వాన్సు లోనుకు నిర్ణీతఫారంలో దరఖాస్తు పెట్టుకొనవచ్చును. ఇందుపై 16% సాలుసరి వడ్డీ వసూలు చేయబడును సభ్యులు తాము చెల్లించవలసిన వాయిదాలు, బకాయిలు పూర్తిగా చెల్లించివేసినప్పుడు మాత్రమే అడ్వాన్సు లోనుకు దరఖాస్తు చేయవలెను

సభ్యులందరూ తమ చందా మొత్తంతోపాటు, లోన్ రీ పేమెంట్ వాయిదాలను నిబంధనలకనుసరించి సక్రమంగా చెల్లించివేయవలెను.

సభ్యులు, ఏజెంట్ల ప్రయోజనం కోసం గుజరాత్ సేవింగ్స్చే జారీచేయబడినది.

గుజరాత్ సేవింగ్స్

H. O. 548, కల్బాదేవి రోడ్, బొంబాయి-400 002.

ఫోన్ 310605 / 310533.

ఆంధ్రపత్రికలో 31 బ్రాంచీలు, భారతదేశమంతటా బ్రాంచీలు గలవు.